అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :49 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శుక్రవారం- 21 - నవంబర్- 2025

## విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

మంటల ధాటికి 2 కార్లు దగ్ధం,

పాక్షికంగా దగ్ధమైన 2 కార్లు

నాలుగు ఫైరింజన్లతో మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది




విశాఖ మద్దిలపాలెంలోని ఓ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటల ధాటికి 2 కార్లు దగ్ధమయ్యాయి, మిగతా..2లో

## బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం! - రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి

22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

24 నాటికి వాయుగుండంగా మారే ఛాన్స్

కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వెల్లడి



ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తదుపరి 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడి ఈ నెల 24 నాటికి మిగతా..2లో

## విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం




- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్న నారా భువనేశ్వరి
- 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి
- కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి
- విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

అమరావతి : క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. మిగతా..2లో

## ఈ నెల 24 నుంచి రైతన్నా, మీకోసం: 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దామని పిలుపు
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు




అమరావతి : వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై మిగతా..2లో


## సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్
## వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్

- నాంపల్లి సీబీఐ కోర్టు వద్ద వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్
- బేగంపేటలోనూ భారీగా ట్రాఫిక్‌జామ్



వివరాలు 2లో..

## తిరుమల చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



- తిరుచానూరు, తిరుమలలో రాష్ట్రపతి ముర్ము పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.
- తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## మోదీ, బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే ఇంకా పార్టీలో ఎందుకున్నారు శశిథరూర్‌పై షీలాదీక్షిత్ కుమారుడి ఆగ్రహం

- బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే వాటినే అనుసరించాలని సూచన
- ఇంకా ఎంపీగా ఉన్నందువల్లే కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా? అని ప్రశ్న
- కాంగ్రెస్ పాలన కంటే మోదీ పాలన బాగుందని ఆధారాలతో వివరణ ఇవ్వాలని డిమాండ్



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై తరుచూ ప్రశంసలు కురిపిస్తున్న సొంత పార్టీ ఎంపీ శశిథరూర్‌పై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని ప్రశ్నించారు. బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే శశిథరూర్ ఆ పార్టీలో కొనసాగడం సరికాదని అన్నారు. శశిథరూర్ సమస్య ఏమిటంటే ఆయనకు దేశం గురించి పెద్దగా తెలియదని అన్నారు. కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉంటూ, దేశానికి ఎవరైనా మంచి చేస్తున్నారని శశిథరూర్ భావిస్తే వారి సిద్ధాంతాలనే అనుసరించాలని సూచించారు. మిగతా..2లో

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

### హాజరైన మోదీ, చంద్రబాబు



వివరాలు 2లో..

ఢిల్లీ : జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా,

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు



- తెలంగాణలో ఇక కేసీఆర్ అనేది గతం అన్న కోమటిరెడ్డి
- తెలంగాణలో భవిష్యత్తు కాంగ్రెస్‌దే అన్న కోమటిరెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలుచుకుంటామని ధీమా
- తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టీకరణ

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి తాము ఇక్కడ అరెస్టులు చేయడం లేదని తెలంగాణ మంత్రి మిగతా..2లో

## హైదరాబాద్‌లో జగన్ తీరు న్యాయవ్యవస్థను
# హేళన చేసేలా ఉంది

అక్రమాస్తుల కేసులో హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరైన జగన్

జగన్ కోర్టుకు హాజరవుతూ బలప్రదర్శన చేశారన్న కొల్లు రవీంద్ర

జగన్ వంటి ఆర్థిక నేరస్థుడి వెనుక నడిచే వారు ఆలోచించాలని సూచన

అమరావతి : వైఎస్ జగన్ ఈరోజు హైదరాబాద్‌లో వ్యవహరించిన తీరు న్యాయవ్యవస్థను హేళన చేసేలా ఉందని ఆంధ్రప్రదేశ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన ఆర్థిక నేరాల్లో ఇప్పటి వరకు కోర్టులకు హాజరుకాకుండా ఆయన డ్రామాలు ఆడారని విమర్శించారు. అక్రమాస్తుల కేసులో జగన్ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరైన తీరును మంత్రి తీవ్రంగా విమర్శించారు. ఇన్నాళ్లు కోర్టులకు



హాజరు కాలేదని గుర్తు చేశారు. 11 సీబీఐ ఛార్జిషీట్లు, 9 ఈడీ ఛార్జిషీట్లలో జగన్ రెడ్డి ఏ1గా ఉన్నారని గుర్తు చేశారు. సుమారు రూ.43 వేల కోట్ల అవినీతిని దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఈరోజు కోర్టుకు హాజరవుతూ బలప్రదర్శన చేయడం సిగ్గుచేటని అన్నారు. భారీ ఊరేగింపులు, ర్యాలీలతో కోర్టుకు ఎవరైనా హాజరవుతారా? అని ప్రశ్నించారు. అలా చేయడం న్యాయస్థానాలను అవమానించడమేనని అన్నారు. 'రప్పా రప్పా' అంటూ బ్యానర్లతో ర్యాలీ తీయడం జగన్ నేర మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. జగన్ వంటి ఆర్థిక నేరస్థుడి వెనుక నడిచేవారు ఇప్పటికైనా ఆలోచించాలని సూచించారు. క్విడ్ ప్రో కో, షెల్ కంపెనీలతో ప్రజల ఆస్తులను జగన్ కొల్లగొట్టారని ఆరోపించారు. తప్పు చేసినవారు ఎప్పటికీ చట్టం నుంచి తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.గురువారం నాడు నితీశ్ కుమార్ ప్రమాణస్వీకారం... హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బీహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ రేపు ప్రమాణ స్వీకారం చేయనుండగా, ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటన విడుదలైంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ

## బండి సంజయ్, కేటీఆర్‌లకు
# హైకోర్టులో భారీ ఊరట

- ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పీఎస్‌లో కేసు నమోదు
- నేడు కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు
- కోడ్ ఉల్లంఘించిన అంశంలో కేటీఆర్?పై నమోదైన కేసు కొట్టివేసిన హైకోర్టు



ఢిల్లీ : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. వారిపై నమోదైన కేసులను న్యాయస్థానం కొట్టివేసింది. 2023లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రాజకీయ కక్షల కారణంగానే కేంద్ర మంత్రిపై కేసు నమోదు చేశారని బండి సంజయ్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు, మిగతా..2లో

విజేత
శుక్రవారం- 21 - నవంబర్- 2025

మొదటి పేజి తరువాయి

# తిరుమల చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తిరుమల, నవంబర్ 20: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ (గురువారం) మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరులో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది. నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

# మోదీ, బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే ఇంకా పార్టీలో ఎందుకున్నారు శశిథరూర్‌పై షీలాదీక్షిత్ కుమారుడి ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ కావడం వల్లే ఇంకా మీరు పార్టీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన కంటే మోదీ పాలన బాగుందని, బీజేపీ వ్యూహాలు బాగున్నాయని శశిథరూర్ భావిస్తే అందుకు తగిన ఆధారాలతో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా చేయడం లేదంటే ఆయన మోసపూరితంగా వ్యవహరిస్తున్నారనే అర్థమని సందీప్ దీక్షిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శశిథరూర్ గత కొంతకాలంగా ప్రధానికి, కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా మాట్లాడుతున్న విషయం తెలిసిందే.

# బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం! - రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి

వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతల కన్నా తక్కువ : రాబోయే 48 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్రం మొత్తం చలితో గజగజ : కొద్దిరోజులుగా సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా వణికిపోతోంది. ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతూనే ఉంది. రాత్రి నుంచి ఉదయం వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి 7.1, ఆదిలాబాద్ 7.7, వికారాబాద్ 8.1, రంగారెడ్డి 8.2, కామారెడ్డి 8.5, సిద్దిపేట 8.6, నిజామాబాద్ 8.9, జగిత్యాల 9, మెదక్ 9.3, నిర్మల్ 9.4, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 9.9 డిగ్రీల సెల్సియస్‌ల వరకు నమోదవుతున్నాయి. ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా చలి తీవ్రత ఉధృతంగా కొనసాగుతుండగా బుధవారం మరింత అధికమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా మిగిలిన జిల్లాల్లో కూడా దాదాపు అదే పరిస్థితి ఉంది. గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు కూడా 27.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గటంతో పొద్దంతా కాస్తా చలితో కూడిన వాతావరణం ఉంటోంది. ఉష్ణోగ్రతల తగ్గుదలకు తోడుగా ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చలి ప్రభావానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలిలో పెరిగిన తేమ శాతం : అధిక వర్షాలతో నేలలు చిత్తడిగా మారి గాలిలోని తేమశాతం పెరగటం, ఉత్తర భారతదేశం నుంచి చలి గాలులు వీస్తుండటం, వాతావరణ మార్పుల ప్రభావంతో నవంబరు మాసంలో సాధారణం కన్నా 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో చలి అధికంగా ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో మాత్రం నవంబరు నెల నుంచే చలి పంజా విసరుతోంది. భౌగోళిక పరిస్థితి వల్ల : తెలంగాణలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి. ఏపీతో పోలిస్తే తెలంగాణ ఉత్తర, మధ్య భారతదేశానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో అధిక పీడనం ఏర్పడింది. దాని వల్ల అక్కడి నుంచి చల్లని, పొడి గాలులు దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రం వైపుగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

# బండి సంజయ్, కేటీఆర్‌లకు హైకోర్టులో భారీ ఊరట

దర్యాప్తులో పూర్తి వివరాలు లేవని పేర్కొన్న హైకోర్టు, ఈ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై కేసు నమోదైంది. ప్రభుత్వ పథకాల గురించి గోరటి వెంకన్న సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద కేటీఆర్‌ను ఇంటర్వ్యూ చేశారని, అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారని పోలీసులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా ఇంటర్వ్యూ ఉందని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. అయితే రాజకీయ లబ్ధి కోసం ఈ కేసు నమోదు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం వారిపై నమోదైన కేసును కొట్టివేసింది.

# సీఎం, కలెక్టర్ల మధ్య ఆసక్తికర సంభాషణ..

ఇంగ్లీష్‌లో చెప్పబోయారు. ఇంతలో సీఎం కలుగజేసుకుంటూ.. 'కలెక్టర్ గారూ.. తెలుగులో మాట్లాడండి. తెలుగు వచ్చు కదా?' అని నవ్వుతూ తెలుగు భాషపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. దీనికి కలెక్టర్ నవ్వుతూనే స్పందిస్తూ.. 'వస్తది సర్' అని సమాధానమిచ్చారు. ఆ తర్వాత వీరి సంభాషణ కొనసాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కలెక్టర్ గరీమా అగర్వాల్‌ల మధ్య జరిగిన ఈ సరదా సంభాషణ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తూ రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు



కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో ఇకపై కేసీఆర్ అనేది గతమని ఆయన అన్నారు. ఆయన శకం ముగిసిందని, భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని, ఈ విషయం ప్రజలకు అర్థమైంది కాబట్టే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం తెలిపిన విషయంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, తాము ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ప్రతిపక్షమంతా ఎప్పుడో జైలులో ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో రాజకీయ జోక్యం లేదని అన్నారు. చట్ట ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షల నేతల విచారణలో తమ ప్రమేయం ఉండదని తేల్చి చెప్పారు.

# విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

మొదటి పేజి తరువాయి

మరో రెండు కార్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. నాలుగు ఫైరింజిన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలార్పారు. మద్దిలపాలెం నుంచి ఇసుకతోటకు వెళ్లే జాతీయ రహదారి సమీపంలో వంశీ ఫంక్షన్ హాల్ కింద ఈ కార్ల షోరూమ్ ఉంది. ఐదంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో విద్యుదాఘాతం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. తుక్కు దుకాణంలో అగ్నిప్రమాదం: విశాఖలోని మధురవాడ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక కొమ్మాది సమీపంలోని దేవిమెట్ట ప్రాంతంలో ఉన్న ఓ తుక్కు దుకాణంలో అకస్మాత్తుగా మంటలు ఎగసి పడ్డాయి. ఇవి అక్కడి ప్లాస్టిక్ వస్తువులకు అంటుకోవడంతో మంటల తీవ్రత పెరిగింది. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

### విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకున్నారు. ఎగసిపడుతున్న అగ్నికీలలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పీఎం పాలెం పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి




ఉంది. ?తుక్కు దుకాణాన్ని మధురవాడ ప్రియదర్శిని కాలనీకి చెందిన శామ్యూల్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. విశాఖ ఇసుకతోటలో ఓ బహులంతస్తులు భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ భవనంలోని ఒక ప్రముఖ కార్ల షోరూమ్?లో మండల వ్యాపించాయి. ఉదయం 6 గంటల ప్రాంతంలో భవనం నుండి దట్టమైన పొగ రావడంతో స్థానికులు ,భవన వాచ్మెన్ అప్రమత్తమయ్యారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటా హుటిన సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు మూడు గంటల పైగా కష్టపడి మంటల్ని అదుపు చేశారు. 'సుమారు ఉదయం 7 గంటల సమయంలో సమాచారం అందింది. వెంటనే విశాఖపట్నం అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం జరిగిన ప్రదేశానికి వచ్చారు. ప్రమాద తీవ్రత బట్టి ఇతర ఫైర్? స్టేషన్లకి సమాచారం ఇచ్చాం. సుమారు 7 అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేశాం. పరిస్థితిని అదుపులోకి తీసుకున్నాం.' - రేణుకయ్య విశాఖ జిల్లా ఫైర్ అధికారి మంటలు వ్యాపించిన భవనంలో కార్ల షోరూం ఉండటం కార్ల మరమ్మతు నిమిత్తం వినియోగించిన వ్యర్థ పదార్థాలు ఉండడం మంటలు వ్యాప్తికి దోహదపడ్డాయని అగ్నిమాపక శాఖ అధికారులు అంటున్నారు. సెల్లార్?లో ప్రమాదం జరగడం వల్ల ఫైర్ ఫైటింగ్ కి ప్రతికూల వాతావరణం ఇబ్బంది పెట్టిందని చెప్పారు. ప్రమాదం జరిగిన భవనంలో ఒక జిమ్ ఉండడం ఆ సమయంలో పదిమంది జిమ్ములో ఇరుక్కుపోవడంతో జిమ్ములోని సామాగ్రితో అద్దాలు బద్దలు కొట్టి వారిని బయటికి తీసుకొచ్చినట్టుగా ఫైర్ అధికారులు చెప్తున్నారు. సుమారుగా 14గు పైగా అగ్నిమాపక శాఖ వాహనాలు ఈ ఫైర్ ఫైటింగ్ లో పాల్గొన్నాయి. విద్యుత్ ఘాతం వల్ల ప్రమాదం జరిగింది, అనడంతో ఈపీడీసీఎల్ అధికారులు ప్రమాదం జరిగిన భవనాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంతో నగరంలోని భవనందారులు జాగ్రత్తలు తీసుకోవాలని. ఫైటింగ్ పరికరాలతో ఉంచుకోవడం భవనాల్లో వ్యర్థ పదార్థాలని పోగు చేసి ఉంచడం లాంటి ప్రక్రియలు చేయకూడదని హెచ్చరిస్తున్నారు. 'భవనంలో నుంచి దట్టమైన పొగలు రావడంతో స్థానికులను అప్రమత్త చేశాం. జిమ్?లో ఉన్న వారు భయాందోళనలో ఉండడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. వారిని డంబుల్స్?తో అద్దాలను పగ్గాలగొట్టామని చెప్పాం. దాంతో భవనంలో లోపల వ్యాపించి ఉన్న దట్టమైన పొగ బయటకు వచ్చింది.'

# సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్ - వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్

మొదటి పేజి తరువాయి

అమరావతి : అక్రమాస్తుల కేసులో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. మరోవైపు వైఎస్సార్సీపీ నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే ఆగిపోయారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కావడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.

### సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్? జగన్ - వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్?చల్

వివేకా కుమార్తెను పలకరించని జగన్ : వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగించే పిటిషన్‌పై వాదనలకు సునీత హాజరయ్యారు. ఈ కేసులో నిందితులు వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అదే సమయంలో అక్రమాస్తుల కేసులో జగన్ కోర్టుకు హాజరయ్యారు. ఒకరికొకరు ఎదురపడ్డా సునీతను చూసి కూడా జగన్? పలకరించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన బాధితులు, నిందితులు ఒకేసారి కోర్టుకు హాజరయ్యారంటూ పలువురు అభిప్రాయపడ్డారు. రోడ్డుపై నినాదాలు : జగన్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు హాజరుతో అక్కడికి చేరుకున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. కోర్టు సమీపంలో రోడ్డుపై గుంపులుగా చేరి నినాదాలు చేశారు. '2029లో రప్పా రప్పా' అంటూ రాసి ఉన్న బ్యానర్లు ప్రదర్శించారు. వైఎస్సార్సీపీ శ్రేణుల హల్‌చల్‌తో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టు వద్దకు ఆయన చేరుకోవడంతో పెద్దఎత్తున వైఎస్సార్సీపీ కార్యకర్తలు అక్కడ హల్‌చల్ చేశారు. దీంతో బేగంపేటలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పలువురు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అంతకుముందు వైఎస్సార్సీపీ కార్యకర్తలు విమానాశ్రయంలోకి ప్రవేశించేందుకు ఒకేసారి యత్నించడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. విధిలేక నేడు కోర్టుకు : సీబీఐ కోర్టు అనుమతితో గత నెల జగన్ యూరప్



పర్యటనకు వెళ్లారు. తిరిగి వచ్చాక కోర్టు ఎదుట హాజరుకావాలని న్యాయస్థానం షరతు విధించింది. యూరప్ నుంచి తిరిగి వచ్చిన జగన్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదా ఆన్ లైన్? ద్వారా హాజరు అయ్యేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ అధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమాస్తుల కేసులో జగన్ ఆరేళ్లుగా కోర్టుకు హాజరు కావడం లేదని సీబీఐ పీపీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందను జగన్ హాజరు అయ్యేలా ఆదేశించాలని కోర్టును కోరారు. సీబీఐ వాదనను పరిగణలోకి తీసుకున్న సీబీఐ కోర్టు నవంబర్ 21వ తేదీ లోపు నేరుగా విచారణకు రావాలని ఆదేశించింది. దీంతో జగన్ విధిలేని పరిస్థితుల్లో ఇవాళ కోర్టుకు హాజరయ్యారు.

# ఈ నెల 24 నుంచి రైతన్నా, మీకోసం: 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

మొదటి పేజి తరువాయి




ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు. ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.

### ప్రకృతి సేద్యం: అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు. "రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం

2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

### విజయానికి షార్ట్ కట్ లేదు

"పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్‌పై కూడా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు.




ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని" నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

### పిల్లలను విలువలతో పెంచాలి

"విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్‌కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేశ్ ప్రజాసేవలో బిజీగా ఉండటంతో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేశ్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నాన"ని నారా భువనేశ్వరి తెలిపారు.

# వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు

వాట్సప్ ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు సేవలు అందిస్తున్నామన్న మంత్రి నాదెండ్ల - ఫోన్ నంబర్ కేటాయించినట్లు వెల్లడి

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. దీనికి 73373 59375 నెంబర్?ను కేటాయించామని అన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు ఈ నెంబర్?కు హాయ్ అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్?తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత తన పేరును ధృవీకరించాల్సి ఉంటుందని, అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుందని మంత్రి వెల్లడించారు. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి 3 ఆప్షన్లు ఇస్తారని దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలని, ఆ తర్వాత ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుందని వివరించారు. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుందని మంత్రి నాదెండ్ల తెలిపారు. అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుందని మంత్రి తెలిపారు. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి సమస్య లేకుండా అమ్ముకోవచ్చని తెలిపారు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్?తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే రీతిలో ఇచ్చినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటల తరబడి రైతులు వేచి ఉండటం, ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా

# సంపాదకీయం

## బిహార్ తీర్పు ఏ మార్పులకు సంకేతం

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మీరు ఎలా పరిగణిస్తున్నారు? దేశ రాజకీయాలలో రాబోయే మార్పుల స్వరూప స్వభావాలకు చిహ్నంగానా? బిహార్ ఓటర్ల తీర్పును మీరు అలా చూడాలనే మీడియా అభిలషిస్తోంది సుమా! చకితపరిచిన, అదరగొట్టిన ఆ ప్రజా తీర్పు కేవలం ఒక రాష్ట్ర ప్రజల తీర్పు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జైత్రయాత్ర పునరారంభానికి ఒక నాంది కూడా. ఇదిగో, ఈ సానుకూల కథనానికి ఒక విరుద్ధ దృక్కోణం కూడా ఉన్నది: ఎన్నికలు అర్థం పర్థం లేనివి. ఎన్నికలలో పాల్గొని, దగాకోరు ఎన్నికలకు శాసనసమ్మతి కల్పించడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వ నిరంకుశాధికార పాలనను మీరు సవాల్ చేయలేరని బిహార్ నిరూపించింది. ఈ రెండు అభిప్రాయాలలో సత్యమూ ఉన్నది, కట్టుకథా ఉన్నది. రాజకీయ వాస్తవికత గురించి విస్తృత, దీర్ఘకాలిక, లోతైన అవగాహనపైనే ఈ సత్యాసత్యాలు ఆధారపడి ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశ రాజకీయ ప్రస్థానంలో 'బిహార్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఒక ముఖ్యమైన మలుపు' అన్న భావనకు మూడు అంచనాలు ప్రాతిపదికగా ఉన్నాయి: ఒకటి%-% ఆ తీర్పు అనూహ్యమైనదిబీ రెండు%-% ప్రబల రాజకీయ ధోరణులను విచ్ఛిన్నం చేసిందిబీ మూడు%-% ఆగామి రాజకీయ పరిణామాలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ మూడూ సందేహాస్పదమైనవే. నిశితంగా పరిశీలిద్దాం. తొట్ట తొలుత మనం గుర్తించవలసిన వాస్తవం: బిహార్ రాజకీయ ప్రస్థానం విశాల భారతదేశానికి కాదు కదా, ఇరుగు పొరుగు హిందీ రాష్ట్రాల రాజకీయ ప్రస్థానానికి కూడా ప్రాతినిధ్యం వహించదు. ఉత్తర భారతావనిలో ఒక సమస్థాయి భాగస్వామితో పొత్తు పెట్టుకోవడానికి బీజేపీకి తప్పనిసరి అయిన ఏకైక రాష్ట్రం బిహార్. ఆ రాష్ట్రంలోని రాజకీయాల వైచిత్రి పొరుగు రాష్ట్రమైన జార?ండ్‌లోనే ఏ మాత్రమూ ప్రతిబింబించదు. ఇక బెంగాల్‌ను బిహార్ ధోరణులు ప్రభావితం చేయడమనేది జరగని మాటబీ రెండు%-% బిహార్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు గత ఏడాది లోక్‌సభ ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేదు. బిహార్‌లో ఎన్డీఏ తన ప్రాబల్యాన్ని కొనసాగించింది. 174 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్డీఏ, ప్రత్యర్థి కూటమి మహాగఠ్ బంధన్ (ఎమ్‌జీబీ)పై 8 శాతం ఓట్ల ఆధిక్యతతో తిరుగులేని ముందంజలో ఉన్నది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల తుది ఫలితాలు ఆ ఆధిక్యతను మరింతగా పెంచాయేకానీ ఏ మాత్రమూ తగ్గించలేదు. రాష్ట్ర శాసనసభలోని 243 సీట్లలో 202 సీట్లను కైవసం చేసుకోవడమనేది నమ్మశక్యంగా కనిపించనప్పటికీ ఎమ్‌జీబీపై 1.2 శాతం పాయింట్ల అదనపు ఓట్ల ఆధిక్యత మూలంగానే అంత అత్యధిక సంఖ్యలో సీట్లను ఎన్డీఏ గెలుచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికల అనంతరం జరిగిన హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్షాలు ఘోరంగా ఓడిపోయాయి. ఈ దృష్ట్యా బిహార్‌ను ఆ రాష్ట్రాల సరసన చేర్చకూడదు. బిహార్ రాజకీయాల మౌలిక వాస్తవాలను అర్థం చేసుకున్నవారికి అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఊహించనిదేమీ కాదు. 2005 నుంచీ మూడు ప్రధాన పార్టీల%-% ఆర్‌జేడీ, జేడీ(యూ), బీజేపీ%-%లలో రెండు పార్టీల సంకీర్ణం, (2020లో మినహా) మంచి మెజారిటీతో గెలుస్తూ వస్తున్నది. సాధారణ వాస్తవం ఏమిటంటే ప్రత్యర్థి ఎమ్‌జీబీ కంటే ఎన్డీఏ చాలా పెద్ద రాజకీయ సంకీర్ణం. గత అసెంబ్లీ ఎన్నికలలో సాధించుకున్న ఓట్ల శాతాన్ని బట్టి చూస్తే ఎన్డీఏకు 5 పాయింట్ల ఆధిక్యత ఉన్నది. ఎన్డీఏ సామాజిక సంకీర్ణం కూడా ఎమ్‌జీబీ సామాజిక సంకీర్ణం కంటే చాలా పెద్దది. 32 శాతంగా ఉన్న ఎమ్‌జీబీ ప్రధాన మద్దతుదారులు (ముస్లింంయాదవ్), ఎన్డీఏకు 28 శాతం ప్రధాన మద్దతుదారులైన (అగ్రకులాలుం కుర్మీంకుష్వాహంబనియా/ తెలింపాశ్వాన్) సామాజిక వర్గాల కంటే అధికమే. అయితే ఎమ్‌జీబీకి సహాయక మద్దతుదారులుగా 10శాతం (మల్లాంరవిదాసింతన్తి / పాన్) సామాజిక శ్రేణుల జన సంఖ్య, ఎన్డీఏ వైపు మొగ్గే 20 శాతం హిందూ ఈబీసీల కంటే తక్కువ. అంతేకాకుండా ఆ పదిశాతం సామాజిక శ్రేణులలో విధిగా ఎమ్‌జీబీకే ఓటు వేసే నిబద్ధత కూడా తక్కువే. ఎన్డీఏకు మొదటి నుంచీ అనుకూలతలు ఉన్నాయనేది స్పష్టం. సామాజిక సమీకరణాలను మార్చడం లేదా సమస్త కులాల వారినీ ఆకట్టుకునే విధంగా ప్రభావదాయక ప్రచారాన్ని నిర్వహించడం ద్వారా పరిస్థితులను తనకు అనుకూలం చేసుకునే విషయంలో ఎమ్‌జీబీకి మరింత బరువు బాధ్యతలు ఉన్నాయి. ఈ దిశగా ప్రతిపక్ష కూటమి కొన్ని ప్రయత్నాలు చేయక పోలేదు. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వోద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే చాలా ఆలస్యంగా ఇచ్చిన ఆ హామీలు చాలా స్వల్ప ప్రభావాన్ని మాత్రమే చూపాయి. వివిధ పెన్షన్ పథకాల కింద చెల్లించే మొత్తాలను పెంచడమే కాకుండా విద్యుత్ చార్జీలను తగ్గించడంతో పాటు ప్రతి మహిళకు రూ.10 వేలు చెల్లించడం ఎన్డీఏ విజయానికి విశేషంగా దోహదం చేసింది. ముఖ్యమంత్రి నితీశ్కుమార్ తొలుత అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళా ఓటర్లను తిరుగులేని మద్దతుదారులుగా చేసుకోవడానికి చేసిన వివిధ ప్రయత్నాలు కూడా బాగా కలిసివచ్చాయి. ఈ వాస్తవాలతో పాటు నితీశ్‌కుమార్ విషయంలో ప్రభుత్వ వ్యతిరేకత తక్కువగా ఉండడం కూడా ఎన్డీఏ ఘన విజయానికి దోహదం చేసింది. రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ ప్రతి విషయంలోనూ విఫలమయ్యాయని, బీజేపీ చాలా నైపుణ్యంతో వ్యవహరించిందని మనం భావించనవసరంలేదు. తీర్పు కలిగించిన విస్మయం, దిగ్భ్రాంతి మీడియా కల్పించినవే. ఎన్డీఏ సర్కార్ మళ్లీ గెలవడంపై పలువురు విమర్శకులకు కలిగిన దిగ్భ్రాంతి సరైన ప్రతిస్పందన కాదని నేను భావిస్తున్నాను. బిహార్ పరిణామాలను సుదూర ప్రదేశాలలో ఉండి, సామాజిక మాధ్యమాల ద్వారా గమనిస్తున్న వారికి ఎమ్‌జీబీ ముందంజలో ఉన్నదనేది తప్పుడు భావనే అని చెప్పి తీరాలి. సరే, బిహార్ ఎన్నికల అంతిమ ఫలితం అనుమానాలకు

## నియామకాల వైకుంఠపాళీ!

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీపీఎస్సీ) గ్రూప్2 పోస్టులకు 201516లో చేసిన ఎంపికలు రద్దయ్యాయి. తప్పుడు మూల్యాంకనంతో చేసిన ఎంపికలు చెల్లవని మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు కొందరికి మోదం, మరికొందరికి ఖేదం మిగిల్చింది. జీవితంలో నిరుద్యోగ పర్వం సంక్లిష్టమైనది. ఎవరో కొందరు అదృష్టవంతులకు తప్ప దాన్నుంచి తప్పించుకోవటం సులభమేం కాదు. ఎలాగోలా దాటామనుకున్నంతలోనే, ఉద్యోగం వచ్చిందని సంబరపడేలోగానే అవకతవకలో, అవినీతో బయటపడి నియామకాలు రద్దుకావటం ఇటీవలి ధోరణి. పశ్చిమ బెంగాల్‌లో 2016లో పాఠశాల సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో కుంభకోణం చోటుచేసుకోవటంతో దాదాపు 26,000 మంది టీచర్ల నియామకాలు రద్దయ్యాయి. తొమ్మిదేళ్లపాటు ఉపాధ్యాయులుగా పనిచేసినవారు తిరిగి నిరుద్యోగులు కావటం ఎంత వైపరీత్యం! తప్పు చేసిన వారిని శిక్షించాలి తప్ప తమనెలా ఇళ్లకు పంపుతారని కొందరు చేసిన వినతిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. అయితే సక్రమంగా ఎంపికైనవారు కొత్త ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకూ కొనసాగవచ్చని వెసులుబాటిచ్చింది. అంటే అందరికందరూ నిరుద్యో గులై మళ్లీ తమ సత్తా చాటుకోవాలి. తెలంగాణ హైకోర్టు తీర్పు కొంతమేర నయం. గ్రూప్%-%2 పరీక్ష రద్దు కాలేదు. పునర్మూల్యాంకనం మాత్రమే జరుపుతారు. అయితే ఇన్నాళ్లూ ఉద్యోగస్తులుగా ఉన్నవారికి మళ్లీ ఫలితాలు వెలువడేవరకూ ఏం జరుగు తుందోనన్న గుబులు వెన్నాడుతుంది. అటు అప్పట్లో అవకాశాలు చేజారిన వారిలో ఆశలు చిగురిస్తాయి. నియామక బాధ్యతలు చూసే సంస్థలు అత్యంత జాగరూకతతో మెలగకపోతే, నిబంధనలను పాటించకపోతే యువతకు ఇలాంటి కష్టాలు తప్పవు. 1,032 పోస్టులకు 2016 నవంబర్‌లో జరిగిన పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం నియమించిన సాంకేతిక కమిటీ 2017లో సిఫార్సులు చేసింది. వాటిని శ్రద్ధగా అమలు చేస్తే వివాదమే తలెత్తేది కాదు. ఆ విషయంలో మొదట సింగిల్ జడ్జి బెంచ్, అటుతర్వాత ద్విసభ్య ధర్మాసనం తీర్పులిచ్చినా అందుకు విరుద్ధంగా జరగటం వల్లే పునర్మూల్యాంకనం చేయాలని జస్టిస్ భీమపాక నగేశ్ ధర్మాసనం ఆదేశించాల్సి వచ్చింది. శ్రద్ధగా చదువుకుని పట్టభద్రులైనా ఉద్యోగ నియామకాలకు నిర్వహించే పరీక్షల్లో సైతం కృతార్థులైతే తప్ప నిరుద్యోగ పర్వాన్ని దాటడం అసాధ్యం. ఇందుకోసం అమ్మానాన్నల్ని వదిలి, నగరాల్లో ఉండే కోచింగ్ సెంటర్లను ఆశ్రయిస్తారు. స్థోమతకు మించి వేలాది రూపాయలు వెచ్చించి, తినీ తినకా రాత్రింబగళ్లు కష్టపడతారు. తీరా ఆ పరీక్షలు లాటరీ లాంటివి. శ్రద్ధపెట్టి చదివిన అంశాలు రాకపోవచ్చు. అంత ముఖ్యం కాదనుకున్నవి పరీక్ష పత్రంలో ప్రత్యక్షమై సవాలు చేస్తాయి. వీటికి నియామక సంస్థల నిర్లక్ష్యం తోడైతే చెప్పేదేముంది? ఇస్తున్న ప్రశ్నపత్రం, దానికి జోడించాల్సిన ఓఎంఆర్ షీట్‌లపై నిర్వాహకులకే అవగాహన కొరవడితే అభ్యర్థులకూ, ఇన్విజిలేటర్లకూ ఏం చెబుతారు? అప్పటికప్పుడు పరీక్ష హాల్‌లో ఏదో ఒకటి నిర్ణయించి అమలు చేయించటం వల్ల అంతిమంగా నష్టపోయేదెవరు? అభ్యర్థి వ్యక్తిగత వివరాల విషయంలో చిన్న చిన్న పొరపాట్లుంటే మన్నించవచ్చని, పార్ట్%-%బిలోని ప్రశ్నలకు సంబంధించి జవాబులకు వైట్‌నర్ వాడినా, తుడిచే ప్రయత్నంచేసినా మూల్యాంకనం చేయొద్దని కమిటీ చేసిన సిఫార్సునే పాటించాలని హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం చెప్పినా బేఖాతరు చేయటం సరైందేనా? తమ ఇష్టానుసారం మూల్యాంకనం కానిచ్చి, నియామకాలు పూర్తి చేయటం సమస్యాత్మకమవుతుందని, అర్హులైనవారికి అన్యాయం జరుగుతుందని కమిషన్‌కు తెలియదా? నాలుగైదేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్నవారు కమిషన్ నిర్వాకం వల్ల నియా మకాలు రద్దయి, అయోమయంలో పడ్డారు. దిద్దుబాట్లకూ, వైట్‌నర్ వినియోగానికీ, డబుల్ బబ్లింగ్‌కూ పాల్పడినవారూ మళ్లీ పరీక్షల సాగరంలో ఈదక తప్పదు. మొదటే అన్నీ సక్రమంగా పాటించి మూల్యాంకనం పూర్తిచేసి ఫలితాలు ప్రకటించివుంటే ఇంతమంది నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయేవారు కాదు. కమిషన్‌లో జవాబుదారీ తనం కొరవడటం వేలాది మందికి శాపం.

## ఎగ్జిట్ పోల్స్ ఎందుకు విఫలమయ్యాయి.. బిహార్ ఫలితాలు లేవనెత్తిన ప్రశ్నలు..

బిహార్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలు.. దేశ ప్రజలు, రాజకీయ విశ్లేషకులు ఊహించిన దానికంటే కొంత భిన్నంగా ఉన్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు అనేక ప్రశ్నలను లేవనె త్తాయి. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి స్పష్టమైన మెజారిటీ సాధిస్తుందని ఆరు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు తేల్చగా, వీటి అంచ నాలను తలకిందులు చేస్తూ, ఎన్డీయే కూట మి 243 సీట్లకు 202 సీట్లు సాధించడం, ప్రతిపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ కేవలం 35 సీట్లతో ఢీలా పడిపోవడం ఈ దేశ రాజకీయ విశ్లేషకు లను ఆశ్చర్య చకితులను చేసింది.

### అసమానతల అగాధంలో భారత విద్యా వ్యవస్థ

మోడీని నిరంతరం వ్యతిరేకించే మేధావులను, అమెరికన్ డీప్ స్టేట్ వ్యూహాలను అమలు చేసేవారిని ఈ ఎన్నికల ఫలితాలు మరింత నిరాశ, నిస్పృహలకు గురిచేశాయి. జేడీయూ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. కూటములను మార్చి మార్చి జతకట్టడంలో ఆయన దిట్ట. అయితే, ఆయన ప్రభుత్వంపై ప్రజలకు కొంత వ్యతి రేకత ఉండవచ్చు కానీ ఆయన పరిపాలన విధానాలను దగ్గరుండి చూసిన వారికి ఆయన సుశాసన్ బాబే! ఈ నమ్మకమే నాలుగవసారి అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టడానికి దోహద పడిందంటే అతిశయోక్తి కాదేమో. నూట ఒక్క సీట్లకు పోటీ చేసి 85 సీట్లు సాధించడం మామూలు విషయం కాదు.

### వృద్ధాప్యం శాపం కాదు.. ప్రకృతి ధర్మం, జీవిత జ్ఞానం

### కలిసొచ్చిన ముస్లిం- యాదవ ఫార్ములా..

దేశంలో అనేక రాష్ట్రాల్లోని రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే, ఒక పార్టీ ముఖ్యంగా ప్రాంతీయ పార్టీ రెండుసార్ల కంటే ఎక్కువ అధికారంలో ఉండలేదు. అలాంటిది హింస, దౌర్జన్యం కుల ఘర్షణలు, మత ఘర్షణలకు బిహార్ పెట్టింది పేరు. అటువంటి రాష్ట్రాన్ని 15 సంవత్సరాలు ఎటువంటి అవినీతి, బంధుప్రీతి మరకలు అంటకుండా పరిపాలన చేయడం ఆషామాషీ విషయం కాదు. బీజేపీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నా, కూటమి ప్రభుత్వంలో కొనసాగినా బాధ్యతాయుతంగా వ్యవహరించడమే ఇందుకు ప్రధాన కారణమని దేశ హితైషుల అభిప్రాయంగా మనం భావించాలి. ఇక ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోవడం చేతగాని కొంతమంది మేధావులు ఎన్నికల ఫలితాలపై తప్పుడు విశ్లేషణ చేయడం మొదలు పెట్టారు. ఓట్లు, సీట్లు, ఎన్నికల కమిషన్ అంటూ విశ్లేషించడం మొదలెట్టారు.

### ప్రభుత్వ బడులను కాపాడుకోలేమా?



### ఉద్యోగ హామీ కాదు.. నగదు జమ కావాలి!

ఇక దేశ రాజకీయ పార్టీల భావజాలాలను విశ్లేషిస్తే బీజేపీతో పొత్తు పెట్టుకునే పార్టీలకు ముస్లిం ఓటర్లు ముఖం చాటేస్తారనేది అక్షర సత్యం. కానీ ముస్లిం- యాదవ్ ఫార్ములా బిహార్‌లో ఎప్పటికీ పనిచేస్తోంది. ఇక ఎన్నికల ముందు నితీష్ కుమార్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మహిళా యోజన కింద పదివేల రూపాయల నగదును మహిళల అకౌంట్‌లోకి జమ చేయడం కలిసి వచ్చిన విషయమని కొంతమంది విశ్లేష కులు తేల్చారు. ఎన్నికల ఉచిత హామీలలో మహాగఠ్‌బంధన్.. ఎన్డీఏ కూటమికి ఏమీ తీసిపోలేదు. ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అనే హామీ కంటే, సంవత్సరానికి రూ.10,000 ఇవ్వడం ఎక్కువ ప్రభావం చూపుతోందా?

### బిహార్ ప్రజల తీర్పులో దాగిన రాజకీయ సందేశం..

### ఓటింగ్ పెరగడం వెనక..

ఇక ఈ ఎన్నికల్లో ఓటు శాతం పెరగడం వెనుక ఎవరు ఉన్నారనే విషయం చాలామందికి అర్థం కాదు. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జాతీయవాద సంస్థల కార్యకర్తలు దాదాపు లక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని చైతన్యపరిచారు. సాధారణంగా సామాన్య ప్రజలు ఓటింగ్ బూతుకు వచ్చి ఓటును సద్వినియోగం చేసుకుంటారు. విద్యావంతులు, ఉన్నత వర్గాల వారు ఓటుకు దూరంగా ఉంటారు. ఈసారి బిహార్‌లో ఈ పరిస్థితి మారింది. ఉచిత హామీల అమలు కంటే రాష్ట్ర అభివృద్ధి జరగాలని రాష్ట్ర హితాన్ని కోరే ప్రజలు ఓటింగ్‌లో క్రియాశీలక పాత్ర పోషించారు. పైగా జాతీయవాద భావజాలం దేశంలో పెరుగుతున్న తరుణంలో బిహార్ ఓటర్లు కూడా ఇందులో భాగస్వాములయ్యారు. సర్ ప్రక్రియ ద్వారా అక్రమ వలసదారుల ఓట్ల బెడద ఈ ఎన్నికలలో ప్రభావం చూపలేదు.

### పశ్చిమబెంగాల్‌పై ప్రభావం చూపుతుందా?

ఇక హిందూ ఓటు బ్యాంకు కన్సాలిడేట్ అయింది అనే వాదన కూడా తప్పే. బిహార్‌లో ఎన్డీయే అఖండ విజయం పశ్చిమబెంగాల్ ఎన్నికలపై ప్రభావం చూపుతోందని విశ్లేషకులు చెప్పే అభిప్రాయాలు నిజం కాకపోవచ్చు! బిహార్ పరిస్థితులు వేరు. పశ్చిమ బెంగాల్ పరిస్థితులు వేరు. ఆ రాష్ట్రంలో అక్రమ చొరబాటుదారులను సక్రమ భారతీయులుగా మార్చడంలో కమ్యూ నిస్టులు, కాంగ్రెస్ వాళ్లు, టీఎంసీ వాళ్లు సర్వశక్తులు ఒడ్డారు. ఎన్నికల్లో అక్రమ చొరబాటుదారుల ఓట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయనే విషయాన్ని లోతుగా విశ్లేషిస్తే ఈ వాస్తవం బయటపడుతుంది.

## పత్తి రైతుపై కత్తి



రైతుభరోసా రాదు. రుణమాఫీ కాదు. యూరియా దొరకదు. గోనె సంచులకూ కొరత. ఇలా రైతన్నలను అడుగడుగునా అరిగోస పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనే నాథుడే దొరకడు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులు ఆగమాగం అయిపోతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి, వెరసి చెంపదెబ్బ గోడదెబ్బ అన్నట్టుగా తయారైంది పత్తి రైతు పరిస్థితి. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. నిరుడు మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మా త్రం ఎలా చెల్లిస్తాడని అనుకుంటాము. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల ప్రక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. కాంటాలు కదలవు. మద్దతు ధర లభించదు. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. గతిలేక ప్రైవేటుకు, అదీ అడ్డికి పావుశేరుకు అమ్ముకోక తప్పని పరిస్థితి తెచ్చిపెట్టారు. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 22 శాతం తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చింది. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించాల్సిందిపోయి కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు. దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం మరో సమస్య. అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని బీరాలు పలికిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నా కు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. ఈ యూటర్న్ ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. తెల్లారి లేస్తే అధిష్ఠానం ముందు మోకరిల్లేందుకు ఢిల్లీకి చక్కర్లు కొట్టే సీఎం రేవంత్‌రెడ్డి పత్తి రైతుల సమస్యలపై బడేభాయ్‌ని ఒప్పించే ప్రయత్నమేదీ చేయడం లేదు. ఇటు అధికారాన్ని నిలబెట్టుకునేందుకు తంటాలు పడుతూ, అటు ఢిల్లీకి మూటలు మోయడంలో బిజీగా గడుపుతున్న రాష్ట్ర సర్కారు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నది. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. ఈలోగా పుణ్యకాలం గడిచిపోతూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లులకు, సీసీఐకి మధ్య అనుసంధానంతో వ్యవహరించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చేతులు ముడుచుకోవడంతో దేశమంతటా ఒప్పందాలు కుదిరినా ఇక్కడ మాత్రం ఆలస్యమైంది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం ఉరులు పేనుతున్నది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. బీఆర్ఎస్ నేతలు రైతుల వెన్నంటే ఉంటూ, ధైర్యం చెప్పడమే కాకుండా వారి ఆందోళనలకు మద్దతిచ్చి వారితోపాటుగా ధర్నాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు తింటున్నారు. సర్కార్‌ను అడుగడుగునా నిలదీస్తూ, కొనుగోళ్లు జరిపేలా కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు.

## రంజీలో మరో భారీ శతకంతో చెలరేగిన రింకూ.. టెస్టు టీంలోకి తీసుకుంటారా?



దిశ, స్పోర్ట్స్: టీ20 బ్యాటర్ రింకూ సింగ్.. రెడ్ బాల్ ఫార్మాట్లో కూడా తను అద్భుతమైన ఆటగాడినని నిరూపించుకుంటున్నాడు. ఆంధ్రతో జరిగిన మ్యాచులో 165 పరుగులతో అజేయంగా నిలిచి ఆకట్టుకున్న అతను.. తాజాగా తమిళనాడుతో రంజీ మ్యాచులో కూడా భారీ శతకంతో చెలరేగాడు. యూపీ తొలి ఇన్నింగ్సులో 176 పరుగులతో అదరగొట్టాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్సులో తమిళనాడు 455 పరుగులు చేయగా.. రింకూ సెంచరీతో యూపీ 460 పరుగులు చేసింది. చివరి రోజు తమిళనాడు రెండో ఇన్నింగ్సులో 103/2 స్కోరు వద్ద ఉండగా మ్యాచ్ డ్రాగా ముగించారు. అద్భుతంగా ఆడిన రింకూకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. షాయి హోప్ సూపర్ సెంచరీ వృథా.. విండీస్‌పై కివీస్ థ్రిల్లింగ్ విక్టరీటెస్టు టీంలోకి రింకూ?టెస్టుల్లో టీమిండియా మిడిలార్డర్ బలహీనంగా కనిపిస్తున్న సమయంలో రింకూ ఇలా చెలరేగుతుండటం గమనార్హం. ఇది చూసిన పలువురు అతన్ని టీమిండియా టెస్టు జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు 42 ఫస్ట్ క్లాస్ మ్యాచులు ఆడిన రింకూ.. 59పైగా సగటుతో 9 సెంచరీలు చేయడం గమనార్హం

## టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేంలో ఫెదరం ఎంపికైన ఏకైక ప్లేయర్ అతనే!



దిశ, స్పోర్ట్స్: టెన్నిస్ లెజెండ్ రోజర్ ఫెదరర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఈ స్విస్ దిగ్గజానికి 'ఇంటర్నేషనల్ టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్ (ఐటీహెచ్ఎఫ్) క్లాస్ 2026'లో చోటు దక్కింది. తొలిసారి ఈ పోటీలో నిలిచిన అతను ఒక్కడికే.. ఈ ఎన్నికల్లో ప్లేయర్ కేటగిరీ నామినేషన్‌కు అవసరమైన ఓట్లు దక్కినట్లు ఐటీహెచ్ఎఫ్ తెలిపింది. రోడ్ ఐలాండ్‌కు చెందిన ఈ ఐటీహెచ్ఎఫ్.. ఎప్పట్లాగే ఈ పోల్ వివరాలను వెల్లడించలేదు. ఈ ఏడాది ఆగస్టు నెలలో ఫెదరర్ పేరును 'హాల్ ఆఫ్ ఫేం'లో చేర్చనున్నారు. ఈ అరుదైన గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందని, గొప్ప విజేతలు ఉన్న టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో తన పేరు చేరడం చాలా గొప్ప గౌరవమని ఫెదరర్ చెప్పాడు.రంజీలో మరో భారీ శతకంతో చెలరేగిన రింకూ.. టెస్టు టీంలోకి తీసుకుంటారా?ఈ క్రీడ, తన సహచర ప్లేయర్ల నుంచి ఈ గౌరవం దక్కడం తనలో మరింత వినయం పెంచుతుందన్నాడు. తను టెన్నిస్ ఆడిన సమయాన్ని 'గోల్డెన్ టైం'గా పలుమార్లు ప్రస్తావించిన ఫెదరర్.. నోవాక్ జకోవిక్, రఫేల్ నాదల్‌తో కలిసి టెన్నిస్ క్రీడను ఏలాడు. ఏ టోర్నీ అయినా పోటీ ఈ ముగ్గురి మధ్యనే అనేంత గొప్ప రైవలరీ వీరి మధ్య ఉండేది. అప్పట్లోనే 20 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఎనిమిదిసార్లు వింబుల్డన్, ఆరుసార్లు ఆస్ట్రేలియా ఓపెన్, ఐదుసార్లు యూఎస్ ఓపెన్, ఒకసారి ఫ్రెంచ్ ఓపెన్ గెలిచి.. కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తిచేసిన 8వ టెన్నిస్ లెజెండ్‌గా చరిత్ర సృష్టించాడు.

## గిల్ స్థానంలో అతనికి కెప్టెన్సీ ఇవ్వండి..మహ్మద్ కైఫ్ సంచలనం !



దిశ, వెబ్ డెస్క్: టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గిల్ స్థానంలో వన్డే కెప్టెన్సీ తాత్కాలికంగా కే ఎల్ రాహుల్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు మహ్మద్ కైఫ్. గాయం కారణంగా గిల్ తప్పుకున్నాడు కాబట్టి, కే ఎల్ రాహుల్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రోహిత్ శర్మకు తిరిగి కెప్టెన్సీ ఎలాగో ఇవ్వరు, కాబట్టి దక్షిణాఫ్రికా వర్సెస్ భారత్ మధ్య జరగబోయే వన్డే సిరీస్ కోసం కేఎల్ రాహుల్ కు కెప్టెన్సీ ఇవ్వాలని రిక్వెస్ట్ చేశారు. రంజీలో మరో భారీ శతకంతో చెలరేగిన రింకూ.. టెస్టు టీంలోకి తీసుకుంటారా?టీమిండియాను లీడ్ చేయగల సత్తా కేఎల్ రాహుల్ కు ఉందని, గతంలో కూడా అతడు జట్టును నడిపించాడని గుర్తు చేశారు. దీంతో మహ్మద్ కైఫ్ వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఇది ఇలా ఉండగా భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మొదటి టెస్ట్ సందర్భంగా మెడనొప్పి బారిన పడ్డాడు ప్రిన్స్ గిల్. దీంతో రెండో టెస్టుకు ఇప్పటికే దూరం కాగా, దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్ నుంచి కూడా అతడు తప్పుకుంటాడని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలోనే కెప్టెన్సీ ఎవరికీ ఇవ్వాలి అనేదానిపైన చర్చ జరుగుతోంది

## రెండో టెస్టుకు అలాంటి పిచ్ కావాలని కోరిన గంభీర్



దిశ, స్పోర్ట్స్ : తొలి టెస్టులో సౌతాఫ్రికా చేతిలో భారత్ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. 'ఎవరు తీసుకున్న గోతిలో వారే పడ్డట్టు' స్పిన్ ఉచ్చులో ఇరుక్కున్న భారత్ గెలవాల్సిన మ్యాచ్‌ను కోల్పోయింది. దీంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నెల 22 నుంచి గువహతి వేదికగా రెండో టెస్టు ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ గువహతి, బీసీసీఐ హెడ్ క్యూరేటర్ ఆశిష్ భౌమిక్‌కు తమకు కావాల్సిన పిచ్ గురించి తెలియజేసినట్టు తెలుస్తోంది. పేస్, బౌన్స్ పిచ్ కావాలని క్యూరేటర్‌ను కోరినట్టు తెలిసింది. రెండో టెస్టుకు ఎర్ర నేల ఉపరితలం కలిగిన పిచ్‌ను ఉపయోగించనున్నారు. రంజీలో మరో భారీ శతకంతో చెలరేగిన రింకూ.. టెస్టు టీంలోకి తీసుకుంటారా?తొలి టెస్టులో నల్ల నేల పిచ్ వాడారు. ఎర్ర మట్టి ట్రాక్‌లు స్థిరమైన బౌన్స్‌లు ఇస్తాయి. అలాగే, త్వరగా పగుల్లు రావు. కాబట్టి, తొలి టెస్టు లాగా స్పిన్ ఆరంభ రోజుల్లో కాకుండా ఆట సాగే కొద్ది ప్రభావం చూపుతుంది. సాధారణంగా భారత పిచ్‌లపై మూడో రోజు నుంచి పగుల్లు వచ్చి అస్థిరమైన బౌన్స్ రావడంతో బ్యాటర్లు ఇబ్బందిపడుతుంటారు. తొలి టెస్టులో అలా జరగలేదు. తొలి రోజు నుంచి స్పిన్నర్లు చెలరేగారు. ఇప్పుడు గువహతి అలా జరగొద్దని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తుంది. 'ఎర్ర మట్టితో పిచ్ తయారు చేయబడింది. పిచ్‌పై అధిక పేస్, బౌన్స్ ఉంటుంది. హోం సీజన్ కంటే ముందే భారత జట్టు తమ డిమాండ్లను తెలియజేసింది. పిచ్ టర్న్ అవుతే బంతి పేస్‌తో టర్న్ అవుతుంది. బౌన్స్ అవుతుంది. అందుకే క్యూరేటర్లు మరి ఎక్కువ అస్థిరమైన బౌన్స్ లేని పిచ్ కోసం ప్రయత్నిస్తున్నారు. 'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

# జవహర్ నవోదయ విద్యాలయంలో వరుస సంఘటనలు కలకలం

### ప్రణీత విషాదం తర్వాత భయం
### హాస్టళ్లను ఖాళీ చేస్తున్న విద్యార్థులు
### పిల్లలను ఇంటికి తీసుకెళ్తున్న తల్లిదండ్రులు



**(అక్షర విజేత):** మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : మర్రిపాడు మండలంలోని కృష్ణాపురంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయం ఇటీవల అనూహ్య పరిణామాలతో చర్చనీయాంశంగా మారింది.కొద్ది రోజుల వ్యవధిలో వరుసగా చోటుచేసుకున్న సంఘటనలు విద్యాలయ వాతావరణాన్ని ఉత్కంఠభరితంగా మార్చి,విద్యార్థులు,వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి.పదవ తరగతి చదువుతున్న ప్రణీత అనే విద్యార్థిని హాస్టల్ గదిలో బుధవారం ఆత్మహత్య చేసుకున్న ఘటన విద్యాలయంలో భయానక వాతావరణాన్ని ఏర్పరచింది.సంఘటన చోటుచేసుకున్న క్షణం నుంచి హాస్టళ్లలో భయాందోళనలు వ్యాపించాయి. చిన్నారుల నుంచి ఇంటర్ విద్యార్థుల వరకూ భయం స్పష్టంగా కనిపిస్తుండటంతో తల్లిదండ్రులు అప్రమత్తమై పాఠశాలకు చేరుకుంటున్నారు.ఘటన తెలియగానే కృష్ణాపురం నవోదయ విద్యాలయానికి పదుల సంఖ్యలో తల్లిదండ్రులు చేరుకున్నారు. వారిలో చాలామంది పిల్లలను వెంటనే ఇంటికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఫలితంగా ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న అనేక మంది విద్యార్థులు హాస్టళ్లను ఖాళీ చేసి ఇళ్లకు వెళ్లడం ప్రారంభించారు. క్యాంపస్ అంతటా పిల్లలను ఆతురతగా వెతుకుతున్న తల్లిదండ్రులు, హడావుడిగా హాస్టళ్ల నుంచి వస్తున్న విద్యార్థుల దృశ్యాలు నిన్నటి నుంచి కనిపిస్తున్నాయి.ఇదే కాకుండా గత కొన్నినెలలుగా ఈ విద్యాలయంలో కొన్ని అసహజ సంఘటనలు చోటుచేసుకోవడం వల్ల, విద్యార్థులలో మానసిక ఆందోళన పెరుగుతున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యార్థుల భద్రత, పర్యవేక్షణ, హాస్టల్ డిసిప్లిన్ అంశాల్లో నిర్వాహకులు సరైన చర్యలు చేపడుతున్నారా అన్న ప్రశ్నలు తల్లిదండ్రుల్ని కలవరపెడుతున్నాయి.చదువు కాదు,మా పిల్లల ప్రాణాలు మిన్న అని తల్లిదండ్రులు తమ ఆవేదనను వెల్లగక్కుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భద్రతే ప్రధానం అన్న భావనతో విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లటమే సముచితం అనుకుంటున్నారు. వరుస ఘటనలతో నవోదయ విద్యాలయం పేరు ప్రతిష్ట మసకబారుతోందన్న అభిప్రాయాన్ని కూడా వారు వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో అధికారులు తీసుకునే చర్యలపై అందరి దృష్టి సారించింది. విద్యార్థుల భయభ్రాంతులను తగ్గించేందుకు, హాస్టళ్లలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడానికి విద్యా శాఖ, స్కూలు నిర్వాహకులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారు అన్నది ప్రస్తుతం పెద్ద ప్రశ్న.ప్రణీత ఆత్మహత్య ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగా పరిస్థితులు సాధారణం కావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని అంచనా, ఈ పరిణామాలన్నిటినీ చూస్తున్న తల్లిదండ్రులు,మా పిల్లలు మళ్లీ హాస్టల్‌కి వెళ్లాలంటే భద్రతా హామీ కావాలి అంటున్నారు.

## డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించినా, చిన్న ఫిర్యాదు వచ్చినా శాఖాపరమైన చర్యలు తప్పవు

### డాక్టరు ఎన్టీఆర్ వైద్య నగదు రహిత సేవలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా రాష్ట ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...





ఏలూరు:- **(అక్షర విజేత):** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం "యన్టీఆర్ వైద్య సేవలు- జిల్లా క్రమశిక్షణా కమిటీ" సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికార్లు, ప్రభుత్వ, ప్రవేటు వైద్యులుతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ప్రభుత్వ, ప్రవేటు హాస్పిటల్స్ పై వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ సమీక్షించారు. ఐవిఆర్ యస్ కాల్స్ ద్వారా 96, గుర్తించబడిన కేసులు 22, ఇందుకు సంబంధించిన 18, హాస్పిటల్స్ వారీగా వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవను సక్రమంగా అమలు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారు ఆపద, అత్యవసర సమయంలో వైద్యం పొందేందుకు డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవ ఆశ్రయిస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవలుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మన ఏలూరు జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందించటలో ముందు ఉన్నామని అయితే భవిష్యత్తులో కూడా ఇదే స్పూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవలపై ఎక్కడ ఒక చిన్న పిర్యాదు రాకుండా ఉన్నతమైన సేవలందించాలని అన్నారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి రెండు ప్రైవేటు హాస్పిటల్ పై మొదటి తప్పుగా భావించి పెనాల్టీ విధించడం జరిగిందని, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావతం కాకుండా చూడాలని ఆదేశించామని తెలిపారు. గుర్తింపు పొందిన ప్రతి హాస్పటల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు నగదు రహిత సేవలు అందరికీ అర్థమయ్యే రీతిలో ప్లెక్సీ బోర్డులు పెట్టాలని, వచ్చిన పేషెంటుకు స్నేహభావంతో అర్థమయ్యే రీతిలో చక్కగా వివరించాలని అన్నారు. హాస్పిటల్ కి వచ్చిన పేషెంటును చిరునవ్వుతో పలకరిస్తే సగం రోగం తగ్గుతుందని, వైద్యాన్ని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో చూడాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఓపి కేసులు నమోదు చేసుకున్న వారికి నగదు రహిత సేవలు అందించబడతాయని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత మందులు మరియు రవాణా ఛార్జీలు అందించాలని అన్నారు. వైద్య సేవలు, చికిత్సలు నిరాకరణ, డబ్బులు వసూలు, తదితర సమస్యలు ఉన్నాయా అని పేషెంట్లను విచారించడం జరుగుతుందని అన్నారు. వారి నుండి సంతృప్తిగా సమాధానం ఉంటే అభినందిస్తామని, లోటుపాట్లు ఉన్నాయని చెబితే విచారణ చేసి ఆయా హాస్పిటల్ పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పథకం కింద చేరిన రోగులు పట్ల వైద్యసేవలో నిర్లక్ష్యం వహించవద్దని, డబ్బులు వసూలు చేయకూడదని, రోగులు ప్రాథమిక అవసరాలు మంచి ఆహారం మరియు మంచి పారిశుధ్యం తప్పక ఉండేలా చూడాలన్నారు. హాస్పిటల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తక్షణ చర్యలు తప్పవని అన్నారు. అన్ని నెట్‌వర్క్ హాస్పటల్లో వైద్య నిపుణులు, వైద్యులు మరియు సిబ్బంది పేర్లు, ఫోను నెంబర్లుతో సహా వివరాలను ప్రదర్శించాలని, ఏమైనా మార్పులు జరిగినా సకాలంలో తెలియ జెయ్యాలని ఆదేశించారు. అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రులలో సిసి కెమెరాలను నిర్వహించాలని, ఏదైనా అంతరాయం ఏర్పడితే సకాలంలో సరిచెయ్యాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ యస్ డా.బి. పాల్ సతీష్ కుమార్, ఎన్టీఆర్ వైద్యశ్రీ కో.ఆర్డినేటరు డా.ఐ.రాజీవ్, ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంటు డా.యం.యస్.రాజు, ప్రభుత్వ, ప్రవేటు హాస్పిటల్స్ వైద్యాధికారులు, ప్రతినిధులు, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్లు రాజ, భారతి, శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామకుప్పం మండలంలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరి



రామకుప్పం. **(అక్షర విజేత):** మండల పరిధిలోని విజలాపురం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటిస్తున్నారని మండల అధ్యక్షుడు వెంకటరమణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా నేడు మధ్యాహ్నం రెండు గంటలకు రామకుప్పం మండలం లో పర్యటిస్తున్నారు ఇందులో భాగంగా విజలాపురం పెద్ద చెరువుకు జల హారతి చేసి తర్వాత ఆనిగానూరు లోని వాసవి కళ్యాణ మండపం నందు మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు మహిళలు మండల ప్రధాన కమిటీ నాయకులు అనుబంధ సంఘ నాయకులు నామినేట్ పదవులు పొందిన నాయకులు క్లస్టర్ మరియు కో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు మండల యువ నాయకులు కూటమిమహిళ నేతలు కార్యకర్తలు జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎన్, వెంకట రమణ మండల ప్రధాన కార్యదర్శి ఎ, కామరాజు నాయక్ తెలియజేశారు .

## విశాఖలో ఘోరం పుట్టిన బిడ్డను ముక్కలుగా నరికి కాలువలో పడేసి:::



**(అక్షర విజేత):** విశాఖ బ్యూరో:: విశాఖ నగరంలో ఘోరం చోటు చేసుకుంది,ముక్కుపచ్చలారని పసికందుని ముక్కలు ముక్కలుగా నరికి అవయవాలను వేరుచేసి మురికి కాలువ లొ పడేసారు గుర్తుతెలియని వ్యక్తులు,ఈ ఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, తాటీచెట్లపాలెం నుంచి కంచరపాలెం సర్వీస్ రోడ్డు లొ వెళ్లే మార్గంలో బెత్లెస్ట్ చర్చ్ వెనకాల సంజీవయ్య కాలనీ -1 నివాసిత ఇండ్ల మధ్యలో ఉన్నటువంటి కాలువలో, పుట్టిన బిడ్డను ముక్కలు ముక్కలుగా నరికి,వేరువేరు భాగాలుగా విడిదీసి కాలువలో పడేసిన దృశ్యం కనిపించింది,బిడ్డ శరీర భాగాలు ఈ విధంగా కనిపించడం తొ ఈ ఘటన స్థానికుల్లో ఆందోళన రేకెత్తించింది, విషయం తెలుసుకున్న కంచరపాలెం పోలీసులు అక్కడకు చేరుకొని పూర్తి దర్యాప్తు ప్రారంభించారు.

## చిన్నారి జీవితాన్నికాపాడేందుకు చేయాల్సిందంతా చేస్తాం : ప్రత్తిపాటి



చిలకలూరిపేట **(అక్షర విజేత):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మరింత సాయమందేలా చూస్తాను చిన్నారి విజయకుమారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చిన మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రజా దర్బార్ లో పాప అనారోగ్య సమస్య. వైద్యఖర్చుల భారం గురించి ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న తల్లిదండ్రులు తలసేమియాతో బాధపడుతున్న చిన్నారి దూపాటి విజయకుమారి జీవితాన్ని కాపాడేందుకు ప్రభుత్వపరంగా, ఇతరత్రా మార్గాల్లో చేయాల్సిందంతా చేస్తామని, పాపను ఆదుకోవడం తమకు దేవుడిచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించిన ప్రత్తిపాటి.. ప్రజల తాలూకా సమస్యల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 38 వ వార్డుకు చెందిన దూపాటి రవిబాబు, రోజా దంపతులు, తాతయ్య కాలువ శివమణి, స్థానిక పాస్టర్ నందమూరి క్రిస్టోఫర్ సూచనమేరకు తమ మనవరాలు విజయ్ కుమారి, పుట్టినప్పటి నుంచి తలసేమియాతో భాధపడుతున్న చిన్నారి దూపాటి విజయకుమారితో వచ్చి ప్రత్తిపాటిని కలిసి పాప అనారోగ్య సమస్య గురించి తెలియచేశారు. ఇదివరకే పాప ఆరోగ్యఖర్చులకు రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం అందేలా చేసిన ప్రత్తిపాటి.. మరోమారు పాప తాతయ్య శివమణి, తల్లిదండ్రుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మరింత సాయం అందేలా చూస్తానని, పేరెన్నిక గన్న వైద్యులతో మాట్లాడి పాప ఆరోగ్యం బాగుపడేలా చేయాల్సినంత సాయం చేస్తానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.

### అందరికీ మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలి..

అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి.. సమస్యల్ని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. మీరు ఇచ్చే అర్జీలను సంబంధిత విభాగాలకు పంపించడంతో పాటు.. వాటి పురోగతిపై కార్యాలయ సిబ్బంది నిత్యం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారని ప్రత్తిపాటి అర్జీదారులకు చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తాగునీటి సమస్యను త్వరలోనే పూర్తిగా పరిష్కరిస్తామని, ఇప్పటికే కొన్ని గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరా ప్రారంభమైందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, ఇంటిస్థలాల్ని కూటమిప్రభుత్వం తప్పక అందిస్తుందని, పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు.. అందరికీ మంచి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, జంగా వినాయకరావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పీఈ చిన్నయ్య పాలెంలో ఆత్మ చైర్మన్ సూర్యప్రకాష్ కు ఘన సత్కారం...





కోట నందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం పీఈ చిన్నయ్య పాలెం నాయకుల సమిష్టి కృషికి సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం దేశం పార్టీకి ఓట్ల వర్షమే నిదర్శనమని సీనియర్ తెలుగు దేశం నేత యనమల రాజేష్ అన్నారు.గెలుపే లక్ష్యంగా పాత కొత్త నాయకులంతా సమన్వయంతో సమిష్టి కృషి ఫలితంగా టీడీపీ మెజార్టీ సాధించిందని గుర్తు చేసిన రాజేష్ అందుకు ప్రతిఫలంగా చిన్నయ్యపాలెంకు కీలకమైన ఆత్మ చైర్మెన్ పదవిని పట్టుపట్టి సాధించానని చెప్పిన ఆయన నరహరశెట్టి సూర్యప్రకాష్ పార్టీకి సుదీర్ఘంగా అందించిన సేవలకు ఈపదవి ఆయనకు కట్టబెట్టారని అన్నారు.గ్రామంలోని దళిత నేతలు ఏర్పాటు చేసిన ఘనసన్మానానికి యనమల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షుడు చిట్టిమూరి నాగేశ్వరరావు ,శెక్రటరీ తాటిక.నాగేశ్వర్రావు, ఎంపీటీసీ దార చిన్న అప్పారావు,బూత్ ఇన్ ఛార్జ్ సికోలు చిన్ని,మాత పాములు,సింగిరిల్లి యేసు,దొంగ బాబు, శేఖర్, సత్తిబాబు తదితరులు యనమల రాజేష్, నరహరశెట్టి సూర్యప్రకాష్ లను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చౌక్కా అప్పారావు వడ్డి రాంబాబు,ములికి రామకృష్ణ,తోట వెంకటరమణ ,వడ్డి నాగేశ్వర్రావు, పసుపులేటి రామకృష్ణ,తంగెళ్ళ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు .

## తండ్రీకొడుకులు 'డబుల్స్' జంటగా...

### కుమారుడితో కలిసి ఆడిన లీటన్ హెవిట్

సిడ్నీ: మాజీ వరల్డ్ నంబర్‌వన్, రెండు సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ టోర్నీల విజేత లీటన్ హెవిట్ (ఆస్ట్రేలియా) రిటైర్మెంట్‌ను వదిలి ఐదేళ్ల విరామం తర్వాత టెన్నిస్ కోర్టులోకి మళ్లీ అడుగు పెట్టాడు. అయితే ఈ పునరాగమనానికి ప్రత్యేక కారణం ఉంది. 44 ఏళ్ల హెవిట్ తన 16 ఏళ్ల కొడుకు క్రజ్ హెవిట్ జోడీగా ఏటీపీ చాలెంజర్ టోర్నీ న్యూసౌత్‌వేల్స్ ఓపెన్ 'డబుల్స్'లో బరిలోకి దిగాడు. ఈ ద్వయానికి వైల్డ్ కార్డ్ దక్కింది.ముగ్గురు కుమారుల్లో క్రజ్ ఒకడు. బుధవారం మొదటి పోరులో సత్తా చాటిన ఈ తండ్రీ కొడుకుల జంట ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో లీటన్ హెవిట్ క్రజ్ హెవిట్ 6%-1, 6-%0తో ఆస్ట్రేలియాకే చెందిన హేడెన్ జోన్స్%-%పావ్లె మరింకోవ్‌ను 47 నిమిషాల్లో చిత్తు చేశారు. మరోవైపు సింగిల్స్‌లో కూడా వైల్డ్ కార్డ్‌తో బరిలోకి దిగి తొలి రౌండ్ నెగ్గిన క్రజ్ హెవిట్ రెండో రౌండ్‌లో 7%-5, 3-6, 5-%7తో హయటో మట్సుకోవా (జపాన్) చేతిలో ఓడి నిష్క్రమించాడు. ప్రొఫెషనల్ కెరీర్‌లో 30 సింగిల్స్ టైటిల్స్ సాధించిన లీటన్ హెవిట్ 2001లో యూఎస్ ఓపెన్, 2002లో వింబుల్డన్ నెగ్గాడు. సొంతగడ్డపై 2005 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన అతను వరల్డ్ నంబర్‌వన్‌గా 80 వారాల పాటు ఉన్నాడు. 2016లో సింగిల్స్‌నుంచి, 2020లో డబుల్స్‌నుంచి హెవిట్ రిటైర్ అయ్యాడు. హెవిట్ తర్వాత పురుషుల విభాగంలో ఏ ఆస్ట్రేలియన్ ఆటగాడు కూడా ఇప్పటి వరకు సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ గెలవలేకపోయాడు

## ఫైనల్లో నిఖత్

### ప్రపంచకప్ బాక్సింగ్ ఫైనల్స్ టోర్నీ

న్యూఢిల్లీ: మాజీ ప్రపంచ చాంపియన్, భారత బాక్సర్ నిఖత్ జరీన్ దాదాపు రెండేళ్ల తర్వాత తొలి అంతర్జాతీయ పతకాన్ని ఖాయం చేసుకుంది. వరల్డ్‌కప్ ఫైనల్స్ టోర్నీలో తెలంగాణకు చెందిన నిఖత్ 51 కేజీల విభాగంలో ఫైనల్లోకి ప్రవేశించింది. ఒక్కో వెయిట్ కేటగిరీలో ఎనిమిది మంది అత్యుత్తమ బాక్సర్లు తలపడుతున్న ఈ టోర్నీలో నిఖత్ వెయిట్ కేటగిరీలో ఐదుగురు బాక్సర్లు మాత్రమే బరిలోకి దిగారు.%నేరుగా సెమీఫైనల్ ఆడిన నిఖత్ 5%-%0తో జెనీవా గుల్‌సెవర్ (ఉజ్బెకిస్తాన్)ను చిత్తు చేసింది. భుజం గాయంతో దాదాపు ఏడాది పాటు ఆటకు దూరమైన నిఖత్ కోలుకొని ఇప్పుడే బరిలోకి దిగింది. 2024 ఫిబ్రవరిలో స్ట్రాంజా మెమోరియల్ టోర్నీలో సాధించిన విజయం తర్వాత ఆమె గెలిచే తొలి పతకం ఇదే కానుంది. నేడు జరిగే ఫైనల్లో స్వర్ణ పతకం కోసం గో యి యువాన్ (చైనీస్ తైపీ)తో నిఖత్ తలపడుతుంది. మరో సెమీఫైనల్లో ప్రపంచ చాంపియన్ జైస్మీన్ (57 కేజీలు) 5%-%0తో ఉల్జాన్ సర్‌సెన్‌బెక్ (కజకిస్తాన్)పై గెలిచి ఫైనల్‌కు చేరింది. ఫైనల్లో జాస్మిన్... పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత వు షి యి (చైనీస్ తైపీ)ని ఎదుర్కొంటుంది. పురుషుల విభాగంలో భారత్‌కే చెందిన జాదూమణి సింగ్ (57 కేజీలు), పవన్ (55 కేజీలు), సచిన్ సివాచ్ (60 కేజీలు), హితేశ్ గులియా (70 కేజీలు) కూడా ఫైనల్లోకి అడుగు పెట్టారు. పురుషుల, మహిళల విభాగాల్లో కలిపి నేడు వేర్వేరు కేటగిరీల్లో జరిగే ఫైనల్స్‌లో భారత్ నుంచి 15 మంది పోటీపడనున్నారు.

## ఇలా అయితే ఫిట్నెస్ సెంటర్లు మూసుకోవాల్సిందే గ్రామీణ లైఫ్‌స్టైల్‌తో యవతుల ఫన్నీ వీడియో



ప్రస్తుత యాంత్రిక జీవనంలో మనిషి కదుపుల సల్ల కదలకుండా కూర్చున్న చోట నుంచి అన్ని పనులు జరిగిపోతున్నాయి. ఇంటి పని, వంట పని అంతా యంత్రాలే చేసి పెడుతున్నాయి. ఈ క్రమంలో వర్కవుట్లు, ఎక్సర్‌సైజ్‌లు అంటూ మళ్లీ యంత్రాలనే ఆశ్రయిస్తున్నారు. పూర్వం ఇలా...ప్రస్తుత యాంత్రిక జీవనంలో మనిషి కదుపుల సల్ల కదలకుండా కూర్చున్న చోట నుంచి అన్ని పనులు జరిగిపోతున్నాయి. ఇంటి పని, వంట పని అంతా యంత్రాలే చేసి పెడుతున్నాయి. ఈ క్రమంలో వర్కవుట్లు, ఎక్సర్‌సైజ్‌లు అంటూ మళ్లీ యంత్రాలనే ఆశ్రయిస్తున్నారు. పూర్వం ఇలా ఉండేది కాదు. ఏ పనయినా ఒళ్లను వంచాల్సిందే. తద్వారా మనకు తెలియకుండానే కవాల్సినంత వ్యాయామం జరిగి పోయేది. అందుకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కొంతమంది యువతులు కలిసి చేసిన ఈ వీడియో నెటిజన్స్‌ను ఆకట్టుకుంటుంది. ఇంటి పనుల్లో దాగి ఉన్న ఆరోగ్యాన్ని ఈ వీడియో చూపిస్తుంది. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మన పనులు మనం చేసుకుంటే చాలు ఇక ఏ వర్కవుట్లు అక్కరలేదని ఈ వీడియో ఓ సందేశం ఇస్తుంది. వైరల్ వీడియోలో కొంత మంది అమ్మాయిలు విలేజ్ లైఫ్‌స్టైల్‌కు సంబంధించి పనులు చేస్తుండటం కనిపిస్తుంది. వీడియో ప్రారంభంలో యోగా మ్యాట్ల మీద కూర్చుని పాలు పిండుతున్నట్లు యాక్ట్ చేస్తుంటారు. ఆ తర్వాత బట్టలు ఉతుకుతున్నట్లు, బావి నుంచి నీళ్లు తోడుతున్నట్లు, తల మీద బిందెతో నీళ్లు ఎత్తుకొస్తున్నట్లు, రోటిలో దంచుతున్నట్లు, కట్టెల పొయ్యి మండించి గొట్టంతో ఊదుతున్నట్లు, చేతుల మీద రొట్టెలు చేస్తున్నట్లు ఇలా రకరకాల పనులను తమ యాక్టింగ్ ద్వారా చేపించారు.వీడియో చూడండి:ఈ వీడియో ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. నెటిజన్స్ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. అయితే ఇంటి పనులను వ్యాయామంలా మార్చుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బరువులు ఎత్తడం, మెట్లు ఎక్కడం, నేల తుడవడం, తోటపని వంటి పనులతో కండరాలను బలోపేతం చేసుకోవచ్చు. గుండెకు మంచిది, ఒత్తిడి తగ్గిస్తుంది, బరువు తగ్గడంలో సాయపడుతుంది. ఇంటి పనులు చేయడం వల్ల సమయం ఆదా అవుతుంది, జిమ్ ఖర్చు ఉండదు, సౌకర్యవంతంగా ఉంటుంది, కాబట్టి రోజువారీ పనులను చురుకుగా చేయడం ద్వారా ఫిట్‌గా ఉండవచ్చనేది నిపుణులు సూచన. నేల తుడవడం, బట్టలు ఉతకడం వంటివి చేసేటప్పుడు శరీరం వేగంగా కదలుతుంది. లిఫ్ట్ కోసం చూడకుండా మెట్లు ఎక్కి, దిగడం వల్ల కాలి కండరాలను బలోపేతం చేస్తుంది. మొక్కలకు నీళ్లు పోయడం, కలుపు తీయడం, మట్టి తవ్వడం వంటివి మంచి వ్యాయామాలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. .ఇలా అయితే ఫిట్నెస్ సెంటర్లు మూసుకోవాల్సిందే%ౌ% గ్రామీణ లైఫ్‌స్టైల్‌తో యవతుల ఫన్నీ వీడియో ప్రస్తుత యాంత్రిక జీవనంలో మనిషి కదుపుల సల్ల కదలకుండా కూర్చున్న చోట నుంచి అన్ని పనులు జరిగిపోతున్నాయి. ఇంటి పని, వంట పని అంతా యంత్రాలే చేసి పెడుతున్నాయి. ఈ క్రమంలో వర్కవుట్లు, ఎక్సర్‌సైజ్‌లు అంటూ మళ్లీ యంత్రాలనే ఆశ్రయిస్తున్నారు. పూర్వం ఇలా...ప్రస్తుత యాంత్రిక జీవనంలో మనిషి కదుపుల సల్ల కదలకుండా కూర్చున్న చోట నుంచి అన్ని పనులు జరిగిపోతున్నాయి. ఇంటి పని, వంట పని అంతా యంత్రాలే చేసి పెడుతున్నాయి. ఈ క్రమంలో వర్కవుట్లు, ఎక్సర్‌సైజ్‌లు అంటూ మళ్లీ యంత్రాలనే ఆశ్రయిస్తున్నారు. పూర్వం ఇలా ఉండేది కాదు. ఏ పనయినా ఒళ్లను వంచాల్సిందే. తద్వారా మనకు తెలియకుండానే కవాల్సినంత వ్యాయామం జరిగిపోయేది. అందుకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కొంతమంది యువతులు కలిసి చేసిన ఈ వీడియో నెటిజన్స్‌ను ఆకట్టుకుంటుంది.ఇంటి పనుల్లో దాగి ఉన్న ఆరోగ్యాన్ని ఈ వీడియో చూపిస్తుంది. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మన పనులు మనం చేసుకుంటే చాలు ఇక ఏ వర్కవుట్లు అక్కరలేదని ఈ వీడియో ఓ సందేశం ఇస్తుంది.వైరల్ వీడియోలో కొంత మంది అమ్మాయిలు విలేజ్ లైఫ్‌స్టైల్‌కు సంబంధించి పనులు చేస్తుండటం కనిపిస్తుంది. వీడియో ప్రారంభంలో యోగా మ్యాట్ల మీద కూర్చుని పాలు పిండుతున్నట్లు యాక్ట్ చేస్తుంటారు. ఆ తర్వాత బట్టలు ఉతుకుతున్నట్లు, బావి నుంచి నీళ్లు తోడుతున్నట్లు, తల మీద బిందెతో నీళ్లు ఎత్తుకొస్తున్నట్లు, రోటిలో దంచుతున్నట్లు, కట్టెల పొయ్యి మండించి గొట్టంతో ఊదుతున్నట్లు, చేతుల మీద రొట్టెలు చేస్తున్నట్లు ఇలా రకరకాల పనులను తమ యాక్టింగ్ ద్వారా చేపించారు.వీడియో చూడండి: ఈ వీడియో ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. నెటిజన్స్ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు.అయితే ఇంటి పనులను వ్యాయామంలా మార్చుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బరువులు ఎత్తడం, మెట్లు ఎక్కడం, నేల తుడవడం, తోటపని వంటి పనులతో కండరాలను బలోపేతం చేసుకోవచ్చు. గుండెకు మంచిది, ఒత్తిడి తగ్గిస్తుంది, బరువు తగ్గడంలో సాయపడుతుంది. ఇంటి పనులు చేయడం వల్ల సమయం ఆదా అవుతుంది, జిమ్ ఖర్చు ఉండదు, సౌకర్యవంతంగా ఉంటుంది, కాబట్టి రోజువారీ పనులను చురుకుగా చేయడం ద్వారా ఫిట్‌గా ఉండవచ్చనేది నిపుణులు సూచన. నేల తుడవడం, బట్టలు ఉతకడం వంటివి చేసేటప్పుడు శరీరం వేగంగా కదలుతుంది. లిఫ్ట్ కోసం చూడకుండా మెట్లు ఎక్కి, దిగడం వల్ల కాలి కండరాలను బలోపేతం చేస్తుంది. మొక్కలకు నీళ్లు పోయడం, కలుపు తీయడం, మట్టి తవ్వడం వంటివి మంచి వ్యాయామాలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. .

## ఉదయాన్నే ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? గుండెలో ఏదో అడ్డంకి ఉన్నట్లే..





ఆధునిక ప్రపంచంలో గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో గుండెను జాగ్రత్తగా కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవడం ముఖ్యం.. మీరు హార్ట్ బ్లాక్ గురించి వినే ఉంటారు. గుండెలో బ్లాక్ ఉన్నప్పుడు, అది గుండెపోటుకు దారితీస్తుంది. హార్ట్ బ్లాక్ సాధారణంగా మూడు దశల్లో సంభవిస్తుంది. ఉదయాన్నే ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? గుండెలో ఏదో అడ్డంకి ఉన్నట్లే..ఆధునిక ప్రపంచంలో గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో గుండెను జాగ్రత్తగా కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవడం ముఖ్యం.. మీరు హార్ట్ బ్లాక్ గురించి వినే ఉంటారు. గుండెలో బ్లాక్ ఉన్నప్పుడు, అది గుండెపోటుకు దారితీస్తుంది. హార్ట్ బ్లాక్ సాధారణంగా మూడు దశల్లో సంభవిస్తుంది. మొదటి దశలో, ఇది పెద్దగా సమస్యను కలిగించదు. అయితే, అది మూడవ దశకు చేరుకున్నప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోవచ్చు. దీని అర్థం ఏంటంటే.. ఆ వ్యక్తి చనిపోయే అవకాశం వంద రేట్లు పెరుగుతుంది.గుండె కింది గదులకు విద్యుత్ సంకేతాలు సరిగ్గా చేరనప్పుడు హార్ట్ బ్లాక్ ఏర్పడుతుంది. గుండెలో బ్లాక్ ఏర్పడినప్పుడు, మనకు అనేక రకాల సంకేతాలు అందుతాయి. చివరికి, ఇది గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్‌కు దారితీస్తుంది.శ్వాస సమస్యలు: కొంతమందికి తరచుగా శ్వాస సమస్యలు ఎదురవుతాయి. శ్వాస తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. కారణం ఏమిటో ఊహించే బదులు, వెంటనే వైద్యు డిని సంప్రదించడం మంచిది.మూర్ఛపోవడం: తరచుగా మూర్ఛ పోవడం కూడా గుండెలో అడ్డంకికి సంకేతం కావచ్చు. ఇది కొన్నిసార్లు గుండెపోటు సమయంలో జరుగుతుంది. గుండె పోటు సమయంలో, హృదయ స్పందన రేటు చాలా వేగంగా ఉంటుంది.ఛాతీ నొప్పి: గుండెలో అడ్డంకులు ఉంటే ఛాతీ నొప్పి వస్తుంది. ఛాతీ నొప్పి వచ్చినప్పుడు, మనం సాధారణంగా గ్యాస్, అసిడిటీ వంటి ఇంటి నివారణలతో చికిత్స చేయడానికి ప్రయత్నిస్తాము. అయితే, ఛాతీ లోపల %-% చుట్టుపక్కల నొప్పి చాలా కాలం పాటు కొనసాగితే, దానిని విస్మరించవద్దు.తలతిరగడం: తలతిరగడం కూడా హార్ట్ బ్లాక్ కు సంకేతం కావచ్చు. స్పష్టమైన కారణం లేకుండా తరచుగా తలతిరగడం హార్ట్ బ్లాక్ కు సంకేతం కావచ్చు..వికారం: ఎటువంటి కారణం లేకుండా వికారం %-% వాంతులు కూడా హార్ట్ బ్లాక్‌ను సూచిస్తాయి. ప్రజలు తరచుగా అలాంటి సంకేతాలను విస్మరించడం ప్రాణాంతకం కావొచ్చు.. మీకు ఇలాంటి లక్షణాలతోపాటు.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే.. కార్డియాలజిస్ట్ ను సంప్రదించి చికిత్స తీసుకోండి..ఉదయాన్నే ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..? గుండెలో ఏదో అడ్డంకి ఉన్నట్లే..ఆధునిక ప్రపంచంలో గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో గుండెను జాగ్రత్తగా కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవడం ముఖ్యం.. మీరు హార్ట్ బ్లాక్ గురించి వినే ఉంటారు. గుండెలో బ్లాక్ ఉన్నప్పుడు, అది గుండెపోటుకు దారితీస్తుంది. హార్ట్ బ్లాక్ సాధారణంగా మూడు దశల్లో సంభవిస్తుంది. ఉదయాన్నే ఇలాంటి లక్షణాలు కనిపిస్తు న్నాయా..? గుండెలో ఏదో అడ్డంకి ఉన్నట్లే.. ఆధునిక ప్రపంచంలో గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో గుండెను జాగ్రత్తగా కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవడం ముఖ్యం.. మీరు హార్ట్ బ్లాక్ గురించి వినే ఉంటారు. గుండెలో బ్లాక్ ఉన్నప్పుడు, అది గుండెపోటుకు దారితీస్తుంది. హార్ట్ బ్లాక్ సాధారణంగా మూడు దశల్లో సంభవిస్తుంది. మొదటి దశలో, ఇది పెద్దగా సమస్యను కలిగించదు. అయితే, అది మూడవ దశకు చేరుకున్నప్పుడు, గుండె కొట్టుకోవడం ఆగిపోవచ్చు. దీని అర్థం ఏంటంటే.. ఆ వ్యక్తి చనిపోయే అవకాశం వంద రేట్లు పెరుగుతుంది.గుండె కింది గదులకు విద్యుత్ సంకేతాలు సరిగ్గా చేరనప్పుడు హార్ట్ బ్లాక్ ఏర్పడుతుంది. గుండెలో బ్లాక్ ఏర్పడినప్పుడు, మనకు అనేక రకాల సంకేతాలు అందుతాయి. చివరికి, ఇది గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్‌కు దారితీస్తుంది.శ్వాస సమస్యలు: కొంతమందికి తరచుగా శ్వాస సమస్యలు ఎదురవుతాయి. శ్వాస తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. కారణం ఏమిటో ఊహించే బదులు, వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.మూర్ఛపోవడం: తరచుగా మూర్ఛపోవడం కూడా గుండెలో అడ్డంకికి సంకేతం కావచ్చు. ఇది కొన్నిసార్లు గుండెపోటు సమయంలో జరుగుతుంది. గుండెపోటు సమయంలో, హృదయ స్పందన రేటు చాలా వేగంగా ఉంటుంది.ఛాతీ నొప్పి: గుండెలో అడ్డంకులు ఉంటే ఛాతీ నొప్పి వస్తుంది. ఛాతీ నొప్పి వచ్చినప్పుడు, మనం సాధారణంగా గ్యాస్, అసిడిటీ వంటి ఇంటి నివారణలతో చికిత్స చేయడానికి ప్రయత్నిస్తాము. అయితే, ఛాతీ లోపల చుట్టుపక్కల నొప్పి చాలా కాలం పాటు కొనసాగితే, దానిని విస్మరించవద్దు. తలతిరగడం: తలతిరగడం కూడా హార్ట్ బ్లాక్ కు సంకేతం కావచ్చు. స్పష్టమైన కారణం లేకుండా తరచుగా తలతిరగడం హార్ట్ బ్లాక్ కు సంకేతం కావచ్చు..

వికారం: ఎటువంటి కారణం లేకుండా వికారం

## డయాబెటిస్‌కు అదిరిపోయే ఛూమంత్రం.. ఈ ఆకును నమిలి తింటే దెబ్బకు షుగర్ కంట్రోల్..






అనేక పోషక విలువలు కలిగిన కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉన్నాయి.. ఇందులో రాగి, కాల్షియం, భాస్వరం, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, మెగ్నీషియం, ఐరన్ వంటి మూలకాలు పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు, మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి అవసరమైన విటమిన్లు, అమైనో ఆమ్లాలు కూడా ఇందులో ఉన్నాయి.డయాబెటిస్‌కు అదిరిపోయే ఛూమంత్రం.. ఈ ఆకును నమిలి తింటే దెబ్బకు షుగర్ కంట్రోల్..ప్రస్తుత కాలంలో చాలామంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా మధుమేహం బారిన పడుతున్నారు. ముఖ్యంగా జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారమే దీనికి కారణమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బ్లడ్ షుగర్ కంట్రోల్ తోపాటు.. ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచిస్తున్నారు. అయితే.. కరివేపాకులో పోషకాలతోపాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి.. అనేక పోషక విలువలు కలిగిన కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉన్నాయి.. ఇందులో రాగి, కాల్షియం, భాస్వరం, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, మెగ్నీషియం, ఐరన్ వంటి మూలకాలు పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు, మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి అవసరమైన విటమిన్లు, అమైనో ఆమ్లాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ పోషకాలన్నీ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, అనేక వ్యాధులను నివారించడానికి సహాయపడతాయి. డయాబెటిక్ రోగులు ప్రతిరోజూ ఉదయం ఈ ఆకులను తింటే ఏమి జరుగుతుందో ఈ కథనంలో తెలుసుకుందాం..చక్కెరను నియంత్రించడంలో సహాయపడే ఆహారాలలో కరివేపాకు ఒకటి.. కరివేపాకులో ఆల్కలాయిడ్స్ %-% ఫ్లేవనాయిడ్లు వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో, చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.డయాబెటిస్ ఉన్నవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. కరివేపాకు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కరివేపాకు ఆరోగ్యకరమైన లిపిడ్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది. కరివేపాకు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. డయాబెటిక్ రోగులు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు నమలడం ద్వారా బరువు తగ్గవచ్చు. కరివేపాకులో యాంటీ ఫంగల్ %-% యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి.జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కరివేపాకులోని పోషకాలు కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయ పడతాయి. అజీర్ణం, గ్యాస్ట్రిక్, కడుపు సంబంధిత సమస్యలను తొలగిస్తాయి. కడుపును ఆరోగ్యంగా ఉంచుతాయి. కరివేపాకు ల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే కరివేపాకులను నమలడం, తినడం వల్ల శరీరం విషాన్ని తొలగిస్తుంది. ఇది మొత్తం శరీరానికి చాలా మంచిది. మనం తినే జంక్ ఫుడ్, అనారోగ్యకరమైన జీవనశైలి శరీరంలో విష పదార్థాల పెరుగుదలకు దారితీస్తుంది. కరివేపాకు తినడం వల్ల ఆ విష పదార్థాలన్నీ తొలగిపోతాయి.ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, కరివేపాకులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది.. ఇది కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే బీటా-కెరోటిన్ కంటిశుక్లం, ఇతర కంటి సమస్యలను నివారిస్తుంది. అంతేకాకుండా, కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇది వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. ముడతలు, ఇతర చర్మ సమస్యలను నయం చేస్తుంది.

## ఫ్యాటీ లివర్‌కు పవర్ పంచ్..
## ఈ ఒక్క విటమిన్‌తో.. ఆ సమస్యకు చూమంత్రం వేసినట్టే..



ఈ మధ్య కాలంలో జనాలు అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటు న్నారు. వాటిలో ఫ్యాటీ లివర్ కూడా ఒకటి. జనాల్లో ఈ సమస్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది, ఇది వృద్ధులు, యువకులను ప్రభావితం చేస్తుంది. ఫ్లోరిడా గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ప్రకారం కొన్ని విటమిన్‌లను మన ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి ఈజీగా ఉపసమనం పొందచ్చని ఆయన చెబుతున్నారు. అదెలానో తెలుసుకుందాం పదండి. మనం తినే ఆహారం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి మనం ఏం తింటున్నామనేదాన్ని బట్టి మన ఆరోగ్యం ఉంటుంది. ఈ మధ్య కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా అనేక మంది అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీటిలో ఫ్యాటీ లివర్ కూడా ఒకటి.. ఇటీవల కాలంలో చాలా మంది ఈ సమస్య భారీన పడుతున్నారు. వృద్ధుల నుండి చిన్నవారి వరకు ప్రతి ఒక్కరు ఈ వ్యాధికి ప్రభావితం అవుతున్నారు. అయితే మన రోజువారి ఆహారంలో విటమిన్ ఈ కలిగిన ఆహారం చేర్చుకోవడం ద్వారా ఈ సమస్యకు చెక్‌పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. విటమిన్ ఈ ఎందుకు ముఖ్యమైనది? ఆహారంలో తగినంత విటమిన్ తీసుకునే వారికి కాలేయ వ్యాధి, మరి కొన్ని జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. డాక్టర్ సల్హాబ్ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కాలేయ సమస్యతో బాధపడేవారిలో చాలా మంది ఈ ఫ్యాటీ లివర్ సమస్యనే ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. ఇదే ప్రతి సంవత్సరం అత్యధిక కాలేయ మార్పిడికి కారణమవుతుందని ఆయన తెలిపారు. అయితే, విటమిన్ %జు% అధికంగా ఉండే ఆహారాన్ని మన రోజువారి ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆయన చెబుతున్నారు.ఆహారం వర్సెస్ సప్లిమెంట్స్ విటమిన్ ఈను సప్లిమెంట్స్ కంటే.. సహజ వనరుల ద్వారా పొందడమే ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే వైద్యుడిని సంప్రదించకుండా విటమిన్ సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల దుష్ప్రభావాలను ఎదుర్కోవలసి ఉంటుందని.. కాబట్టి ఈ సప్లిమెంట్స్ వాడే ముందు కచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. అందుకే సప్లిమెంట్ కన్నా.. విటమిన్ ఈని ఆహారం ద్వారా పొందడం సురక్షితమైన మార్గమని చెబుతున్నారు.

## 15 రోజుల పాటు ఖాళీ కడుపుతో ఈ డ్రింక్ ట్రై చేయండి.. వెయిట్‌తో పాటు డయాబెటిస్ కంట్రోల్.




15 రోజుల పాటు ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీటిని తాగడం వల్ల కలిగే తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల మీ ఆరోగ్యాన్ని లోపలి నుండి మార్చే ఐదు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. దీనిని తయారు చేయడం కూడా చాలా సులభం. దీని ముఖ్యమైన ప్రయోజనాల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవేంటో ఇక్కడ చూద్దాం...15 రోజుల పాటు ఖాళీ కడుపుతో ఈ డ్రింక్ ట్రై చేయండి.. వెయిట్‌తో పాటు డయాబెటిస్ కంట్రోల్..!శతాబ్దాలుగా భారతీయ వంటకాలు, ఆయుర్వేదం రెండింటిలోనూ ఉపయోగించబడుతున్న దాల్చిన చెక్క ఉపయోగాలు తప్పక తెలుసుకోవాలి. ముఖ్యంగా ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీటిని తీసుకోవడం వల్ల బోలెడన్నీ బెనిఫిట్స్ ఉన్నాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కేవలం 15 రోజులు దాల్చిన చెక్క నీటిని తాగితే చాలు%ౌ% మీ ఆరోగ్యాన్ని లోపలి నుండి మార్చే ఐదు అద్భుతాలను గమనిస్తారు. దీనిని తయారు చేయడం కూడా చాలా సులభం. ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల కలిగే 5 అద్భుతమైన ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం త్వరగా బరువు తగ్గుతారు:దాల్చిన చెక్క నీరు సహజమైన కొవ్వును కరిగించేది. ఇది మీ శరీరంలో జీవక్రియను పెంచుతుంది. జీవక్రియ వేగవంతం అయినప్పుడు, నిల్వ ఉన్న కొవ్వు కరగడం ప్రారంభమవుతుంది. ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది.

## షుగర్ పేషెంట్స్‌కి ఇదొక వరం..
## ఇక రక్తపు బొట్టు బయటకు రాకుండా టెస్ట్..



డయాబెటిస్ రోగుల కోసం ఐఐటీ మద్రాస్ అద్భుత పరికరాన్ని అభివృద్ధి చేసింది. బ్లడ్‌తో సంబంధం లేకుండా షుగర్ లెవల్స్ చెక్ చేసుకునే సరికొత్త పరికరాన్ని తయారుచేసింది. స్మార్ట్‌వాచ్ తరహాలో ఉండే ఈ డివైస్ అందుబాటులోకి వస్తే.. షుగర్ పేషెంట్స్‌కి ఇదొక వరంగా మారనుందని చెప్పవచ్చు. ఇండియాలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమందిని వేధిస్తున్న దీర్ఘకాలిక వ్యాధి షుగర్. ఒకసారి షుగర్ వచ్చిందంటే.. దానిని అదుపులోకి తెచ్చేందుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. యువతీయువకుల నుంచి పెద్దవారి వరకు కోట్ల మంది ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. ఒకసారి షుగర్ వచ్చిందంటే.. ఇక ఆరోగ్యపరంగా ఇబ్బందులు మొదలైనట్లే . తరచూ ఇన్సులిన్ ఎక్కించుకోవడం లేదా ట్యాబ్లెట్స్ వాడటం చేస్తూ ఉండాలి. ఒకరోజు వాడకపోయినా రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగిపోయి డయాబెటిస్ రోగులు ఇబ్బందులు పడుతూ ఉంటారు. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను చెక్ చేసుకునేందుకు షుగర్ పేషెంట్స్‌కు మార్కెట్లో అనేక రకాల పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా హాస్పిటల్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంట్లోనే షుగర్ లెవల్స్ చెక్ చేసుకోవచ్చు. సాధారణంగా డయాబెటిస్ రోగులు గ్లూకోమీటర్‌ను ఉపయోగిస్తూ ఉంటారు. వేలిపై సన్నటి సూదీతో పొడుచుకుని రక్తపు చుక్కను గ్లోకోమీటర్ టెస్ట్ స్ట్రిప్‌పై వేస్తే రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ ఎంత శాతం ఉన్నాయనేది డిస్‌ప్లే అవుతుంది. అయితే ఇక నుంచి షుగర్ పేషెంట్స్‌కు అలాంటి ఇబ్బందులు ఉండవు. రక్తపు బొట్టు కింద పడకుండా ఇక మీరు గ్లూకోజ్ లెవల్స్ చెక్ చేసుకోవచ్చు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మద్రాస్ సైంటిస్టులు ఒక ఇన్నోవేటివ్ పరికరాన్ని అభివృద్ధి చేశారు. స్మార్ట్‌వాచ్‌లా ఉండే ఇంటిగ్రేటెడ్ స్క్రీన్‌తో కూడిర బ్లడ్ గ్లూకోజ్ మానిటరింగ్ పరికరాన్ని తయారుచేశారు. దీనిని చేతికి ధరిస్తే చాలు.. మీ రక్తంలోని గ్లూకోజ్ లెవల్స్ తెలుసుకోవచ్చు. ఈ డివైస్‌కు పేటెంట్‌ను కూడా సైంటిస్టులు తీసుకున్నారు. తక్కువ ధర డిస్‌ప్లే, మైక్రోనీడిల్ సెన్సార్ ప్యాచ్‌తో దీనిని అభివృద్ధి చేశారు. షుగర్ పేషెంట్స్‌కు ఈ పరికరం ఒక వరం అని చెప్పవచ్చు.



# బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ

## డిసెంబర్ 5న రిలీజ్ కానున్న 'అఖండ 2: తాండవం' కోసం మేకర్స్ భారీ స్కెచ్ వేశారు.

## అయితే సినిమా కంటే ఇప్పుడు ప్రీ రిలీజ్ ఈవెంట్ గురించే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది.

నందమూరి బాలకృష్ణ సినిమా అంటేనే మాస్ జాతర. అందులోనూ 'అఖండ' లాంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ కి సీక్వెల్ వస్తుందంటే ఆ అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. డిసెంబర్ 5న రిలీజ్ కానున్న 'అఖండ 2: తాండవం' కోసం మేకర్స్ భారీ స్కెచ్ వేశారు. అయితే సినిమా కంటే ఇప్పుడు ప్రీ రిలీజ్ ఈవెంట్ గురించే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ వేదికపై జరగబోయే ఒక అరుదైన కలయిక ఇప్పుడు రాజకీయ, సినీ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది హైదరాబాద్ లో జరగనున్న ఈ గ్రాండ్ ఈవెంట్ కు ఇద్దరు పవర్ ఫుల్ గెస్ట్ లు రాబోతున్నారని సమాచారం. ఒకరు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాగా, మరొకరు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. వీరిద్దరూ ఒకే స్టేజ్ మీద కనిపించనుండటమే ఇప్పుడు అసలైన ట్విస్ట్. గతంలో 'పుష్ప 2' రిలీజ్ సమయంలో జరిగిన కొన్ని పరిణామాల వల్ల వీరి మధ్య చిన్నపాటి గ్యాప్ వచ్చిందని, ఒక రకమైన కోల్డ్ వార్ నడిచిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఇప్పుడు బాలయ్య బాబు సాక్షిగా ఆ గ్యాప్ తొలగిపోనుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. లాలో : అప్పుడు రూ.50 లక్షలు, ఇప్పుడు 60 కోట్లు..! నిజానికి అల్లు అర్జున్ కి, 'అఖండ' ఫ్రాంచైజీకి ఒక సెంటిమెంట్ లింక్ ఉంది. 2021లో 'అఖండ' మొదటి భాగం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు కూడా బన్నీనే చీఫ్ గెస్ట్ గా వచ్చారు. ఆ సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో మనందరికీ తెలుసు. ఇప్పుడు ఆ సెంటిమెంట్ ని కంటిన్యూ చేస్తూ, సీక్వెల్ కి కూడా ఆయన్నే ఆహ్వానించారు మేకర్స్. ఆనాడు "జై బాలయ్య" అంటూ బన్నీ చేసిన సందడి ఇంకా ఎవరూ మర్చిపోలేదు. ఇక బాలకృష్ణ, అల్లు అర్జున్ మధ్య ఉన్న బాండింగ్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఆహాలో వచ్చే 'అన్ స్టాపబుల్' షోలో వీరిద్దరూ చేసిన రచ్చ చూశాక, వారి మధ్య ఎంత ఫ్రెండ్లీ రాపో ఉందో ఆడియన్స్ కు అర్థమైంది. ఏజ్ గ్యాప్ ఉన్నా సరే, "బ్రో" అనుకునేంత చనువు వీరి సొంతం. ఇప్పుడు అదే చనువుతో బాలయ్య పిలవగానే, బన్నీ మరోసారి స్టెప్పులేయడానికి రెడీ అయిపోయారు. అంటే.. హీరోయిన్‌తో ప్రేమకథ నిజమేనా? ఈ ఈవెంట్ కేవలం గెస్ట్ లతోనే కాదు, విజువల్ గా కూడా గ్రాండ్ గా ఉండబోతోంది. భారీ లైటింగ్ సెటప్, వేలాది మంది అభిమానుల మధ్య ఈ వేడుకను నిర్వహించనున్నారు. మరోవైపు నవంబర్ 21 బెంగళూరు దగ్గరలోని చిక్కబళ్లాపూర్ లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కూడా ప్లాన్ చేశారు. అక్కడ శివరాజ్ కుమార్ గెస్ట్ గా వస్తున్నారు. ఇలా రెండు రాష్ట్రాల్లోనూ బాలయ్య ప్రమోషనల్ మోత మోగిస్తున్నారు. 'అఖండ 2' ఈవెంట్.. అటు పొలిటికల్ గా, ఇటు సినిమాటిక్ గా ఒక స్పెషల్ ఎట్రాక్షన్ కానుంది. రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే వచ్చే కిక్కే వేరు. ఇక డిసెంబర్ 5న థియేటర్లలో శివతండవం చూడటానికి ఫ్యాన్స్ ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకోవడానికి రెడీగా ఉన్నారు. మరి అ సినిమా ఎలాంటి కిక్ ఇస్తుందో చూడాలి.


నార్త్ ఇండియన్ సినిమాలు అనగానే హిందీ సినిమాలే ఎక్కువగా గుర్తుకు వస్తాయి. నార్త్ ఇండియన్ సినిమాలు అనగానే హిందీ సినిమాలే ఎక్కువగా గుర్తుకు వస్తాయి. అయితే నార్త్ ఇండియాలో మరాఠీ, పంజాబీ, గుజరాతీ భాషల్లోనూ సినిమాలు రూపొందుతాయి. అయితే చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే ఆయా భాషల్లో సినిమాలు రూపొందుతూ ఉంటాయి. ఆయా భాషల్లో రూపొందిన సినిమాలు హిందీ భాషలోనూ డబ్ కావడం జరుగుతుంది. దాంతో ప్రత్యేకంగా ఆ భాష చిత్రంగా ప్రచారం జరగదు. కానీ కొన్ని సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నప్పుడు, అందరి దృష్టి ఆకర్షించినప్పుడు మాత్రం ఇది ఫలానా భాష చిత్రం అని అంతా అనుకుంటూ ఉంటారు. ప్రస్తుతం గుజరాతి భాషలో రూపొంది సూపర్ హిట్ అయిన లాలో సినిమా గురించి నార్త్ ఇండియాతో పాటు మొత్తం పాన్ ఇండియా ఫిల్మ్ మేకర్స్ మాట్లాడుకుంటున్నారు. సినిమాలో మ్యాటర్ ఏంటా అనే విషయాలను గూగుల్ చేసి మరీ తెలుసుకుంటున్నారు. బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ గుజరాతీ సినిమాలకు ప్రేక్షకాదరణ.. చాలా మందికి గుజరాతీలోనూ సినిమాలు తీస్తారా అనే అనుమానం ఉంది. ఇప్పటి వరకు చాలా తక్కువ సినిమాలు మాత్రమే గుజరాతి నుంచి వచ్చి దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకున్నాయి. అందుకే గుజరాతీ సినిమాలకు ఎక్కువగా మీడియా పబ్లిసిటీ దక్కలేదు. కానీ తాజాగా వచ్చిన లాలో : కృష్ణ సదా సహాయతే సినిమా మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అంకిత్ సఖియా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో కరణ్ జోషి ప్రధాన పాత్రలో నటించాడు. స్థానిక మీడియా కథనాల ప్రకారం లాలో సినిమా కేవలం రూ.50 లక్షల బడ్జెట్‌తో దర్శకుడు అంకిత్ సఖియా రూపొందించాడు. ఆయన పబ్లిసిటీ ఖర్చులు, ఇతర మొత్తం ఖర్చులు కలిపి కూడా కోటి రూపాయలు ఖర్చు చేయలేదు. అలాంటి చిన్న సినిమాను జనాలు పెద్దగా పట్టించుకోరు. లాలో సినిమాకు సైతం అదే అనుభవం ఎదురైంది. దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది గత నెలలో వచ్చిన లాలో సినిమా... లాలో సినిమా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి వారం రోజులు సినిమా గురించి పెద్దగా చర్చ జరగలేదు. దాంతో థియేటర్లు ఖాళీగా ఉండేవి. మెల్ల మెల్లగా మౌత్ టాక్ రావడం, సోషల్ మీడియాలో సినిమా గురించి చర్చ జరగడం, చిత్ర యూనిట్ సభ్యులు ప్రమోషన్ చేయడం, సినిమాలోని క్లిప్స్ సోషల్ మీడియాలో రావడం వంటి కారణాలతో లాలో సినిమా ఒక్కసారిగా లైమ్ లైట్‌లోకి వచ్చింది. రెండు వారాల తర్వాత సినిమా వసూళ్లు పెరగడం మొదలైంది. విడుదలైన నెల రోజుల్లో సినిమాకు ఏకంగా రూ.50 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి. ఇప్పటి వరకు ఈ సినిమా దాదాపుగా రూ.60 కోట్ల వసూళ్లు నమోదు చేసినట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఈ నెంబర్ రూ.100 కోట్లు చేరినా ఆశ్చర్యం లేదని గుజరాతీ ఫిల్మ్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంటే.. హీరోయిన్‌తో ప్రేమకథ నిజమేనా? బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన లాలో.. ఈ సినిమాలో లాలో అనే ఒక ఆటో రిక్షా డ్రైవర్ పేదరికం కారణంగా ఈజీ మనీ కోసం ప్రయత్నాలు చేస్తాడు. మద్యానికి బానిస అయిన అతడు అడ్డదారిలో డబ్బు సంపాదించడం కోసం అనుకోకుండా ఒక ఫామ్ హౌస్‌లోకి వెళ్లి చిక్కుకు పోతాడు. ఆ సమయంలో అతడి మానసిక పరిస్థితి ఎలా మారింది, అతడు జీవితంలో ఎదుర్కొన్న సమస్యలకు ఆ ఫామ్ హౌస్‌లో ఎలాంటి పరిష్కారం లభించింది, చివరకు శ్రీకృష్ణుడు అతడికి కనిపించి ఏం చెప్పాడు అనేది సినిమా కథ. ఒక వ్యక్తి జీవితంలో ఎదుర్కొనే సమస్యలను చూపిస్తూనే వాటిని పరిష్కరించుకోవడానికి ఉన్న మార్గాలను సైతం ఈ సినిమాలో చూపించడం జరిగింది. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే విధంగా లాలో జీవితం, అతడి యొక్క జర్నీ సాగుతుంది. అందుకే సినిమా కేవలం రూ.50 లక్షలతో రూపొంది ఏకంగా రూ.60 కోట్ల వసూళ్లు సాధించింది. ఇలాంటి కంటెంట్ ఓరియంటెడ్ మంచి సినిమాలకు ఎప్పుడూ ప్రేక్షకుల ఆధరణ ఉంటుందని మరో సారి నిరూపితం అయ్యింది.



## అప్పుడు రూ.50 లక్షలు, ఇప్పుడు 60 కోట్లు..!



## దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది



కొన్నేళ్లుగా బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ అన్ లిమిటెడ్ గ్లామరస్ ట్రీట్ కి అభిమానులు అడిక్ట్ అయిపోయిన సంగతి తెలిసిందే. సీకే(కెల్విన్ క్లెయిన్) దేవతా సుందరిగా యువ హృదయాలలో గుడి కట్టుకుంది. సీకే బ్రాండ్ లోదుస్తులను ధరించి ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లతో దిశా అంతర్జాలంలో గుబులు రేపుతూనే ఉంది. ఒక్క సీకే బ్రాండ్ తోనే ఈ బ్యూటీ కోట్లాది రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. అదంతా అటుంచితే, దిశా పటానీ బికినీ షూట్లు, మోనోకినీ షూట్లకు అంతర్జాలంలో ఉన్న గిరాకీ గురించి విధితమే. పర్ఫెక్ట్ ఫిట్ బాడీతో ఫోటోషూట్ల క్వీన్‌గా దిశా పటానీ మైండ్ బ్లాకింగ్ ట్రీట్ నిరంతరం హీటెక్కిస్తూనే ఉంది. తాజాగా దిశా పటానీ నెవ్వర్ బిఫోర్ హాలి లుక్ లో ప్రత్యక్షమైంది. అందమైన మంచి ముత్యాలు, మిరుమిట్ల క్రిస్టల్స్ తో తీర్చిదిద్దిన అద్భుతమైన శారీ లుక్ లో పటానీ మతులు చెడగొడుతోంది. గోల్డ్ కలర్ శారీ, డిజైనర్ రివీలింగ్ బ్లౌజ్ లో దిశా దేవతా సుందరిని తలపిస్తోంది. బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ దిశా ఈ కొత్త లుక్ లో మతులు పోగొడుతోంది. రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమలు సైతం కుళ్లుకునేంత అందంగా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ యువతరంలో వైరల్ గా మారుతోంది. ముత్యాలు, ఆభరణాలతో అందంగా అల్లిన మయూరంలా హృదయాలను మీటుతోందని యూత్ ఫిదా అయిపోతున్నారు. దిశా కెరీర్ మ్యాటర్‌కి వస్తే... చివరిగా ఈ బ్యూటీ కల్కి 2898 ఏడి లో కనిపించింది. కొన్ని ఫ్లాపు సినిమాల కారణంగా దిశా సౌండ్ సౌత్ లో అంతగా వినిపించడం లేదు. అక్షయ్ కుమార్, రవీనా టాండన్, అనిల్ కపూర్, సంజయ్ దత్, సునీల్ శెట్టిలతో కలిసి నటిస్తున్న %-%వెల్కమ్ టు ది జంగిల్%-% చిత్రీకరణ సాగుతోంది. హాలీగార్డ్స్ సాగా ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్ అనే అంతర్జాతీయ చిత్రంలోను దిశా కనిపిస్తుంది. అతీంద్రియ శక్తుల నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌కి కెవిన్ స్పేసీ

# కృతి ఇక వాటికి కూడా సై అనేస్తుందా..?

ఉప్పెనతో తెరంగేట్రం తోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న హీరోయిన్ కృతి శెట్టి ఆ సినిమా ఇచ్చిన పుష్ తో ఏకంగా అరడజను సినిమాలు ఆగకుండా చేసింది. మొదటి సినిమా తర్వాత వచ్చిన శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు అమ్మడిని ఒడ్డున పడేసినా నెక్స్ట్ ఇక చేసిన ప్రతి సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక వరుస ఫ్లాపుల వల్ల కృతి శెట్టికి ఛాన్స్ లు కూడా కరువయ్యాయి. చివరగా శర్వానంద్ తో కృతి శెట్టి చేసిన మనమే సినిమా కూడా డిజప్పాయింట్ చేయడంతో అమ్మడు ఇక మరింత రిస్క్ లో పడింది. బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ రవి మోహన్ తో జీనీ.. ప్రదీప్ రంగనాథన్ తో తెలుగులో అవకాశాలు లేవు కానీ తమిళ్ లో కృతి శెట్టికి ఛాన్స్ లు వచ్చాయి. అక్కడ రవి మోహన్ తో జీనీ సినిమా చేస్తున్న కృతి శెట్టి ప్రదీప్ రంగనాథన్ తో కూడా చేసింది. ఈ రెండు సినిమాలు కూడా డిసెంబర్ లో రిలీజ్ కాబోతున్నాయి. తమిళ్ లో తన కెరీర్ బాగుండాలి అంటే కృతి శెట్టి ఈ సినిమాలతో కచ్చితంగా హిట్టు కొట్టాల్సిందే. ఐతే ఈమధ్య అమ్మడు ఫోటో షూట్స్ లో కూడా గ్లామర్ షోతో అదరగొట్టేస్తుంది. దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది కృతి శెట్టి ఫోటో షూట్స్ ఎప్పుడూ సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నాయి. ఐతే తనకు తొలి హిట్ ఇచ్చిన టాలీవుడ్ ని దూరం చేసుకోవడం ఇష్టం లేని అమ్మడు ఎలాంటి అవకాశం ఇచ్చినా నాకు ఓకే అనేస్తుందట. ప్రస్తుతం లీడ్ హీరోయిన్ ఛాన్స్ లు కష్టమని భావించిన కృతి శెట్టి స్టార్ సినిమాల్లో ఒక స్పెషల్ సాంగ్ ఛాన్స్ ఇచ్చినా చేయడానికి నేను రెడీ అంటుందట. కృతి శెట్టి స్పెషల్ సాంగ్ చేస్తే ఇప్పుడు అమ్మడు చేస్తున్న గ్లామర్ ఫోటో షూట్స్ కి పర్ఫెక్ట్ ఆప్షన్ అనేలా ఉంటుంది. లాలో : అప్పుడు రూ.50 లక్షలు, ఇప్పుడు 60 కోట్లు..! కృతి వరుస ఫెయిల్యూర్స్.. కృతి శెట్టి కూడా ఇండస్ట్రీలో ఎప్పుడూ మనం అనుకున్న ఆఫర్లు రావడం కష్టం. ఒక్కోసారి అవకాశాలు వస్తున్న మార్గంలో మనం వెళ్లాల్సిందే అన్నట్టుగా ఆలోచిస్తుందట. మరి అమ్మడు నిజంగానే స్పెషల్ సాంగ్స్ కి సై అంటుందా లేదా అన్నది చూడాలి. ఉప్పెనతో తెలుగు తెరకు మరో టాలెంటెడ్ క్యూట్ లుక్స్ హీరోయిన్ వచ్చిందని అనుకున్న ఆడియన్స్ అంతా కృతి ఫెయిల్యూర్స్ చూసి అవాక్కవుతున్నారు. తెలుగులో ఒకే ఒక్క ఛాన్స్ కోసం కృతి శెట్టి చాలా ఆసక్తిగా ఎదురుచూస్తుంది. ఐతే ఆ ఛాన్స్ ఇచ్చి ఆమెను ఎవరు ఎంకరేజ్ చేస్తారన్నది చూడాలి. ఎలాగు కృతి శెట్టి చేస్తున్న ఎల్.ఐ.కె తెలుగులో కూడా రిలీజ్ ఛాన్స్ ఉంటుంది. సో అలా అయినా తెలుగు ఆడియన్స్ ముందుకు మరోసారి అమ్మడు తన టాలెంట్ చూపించే అవకాశం అందుకుంటుంది.

# అంటే.. హీరోయిన్‌తో ప్రేమకథ నిజమేనా?

## నిన్న జరిగిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తరుణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

టాలీవుడ్ లోని టాలెంటెడ్ డైరెక్టర్లలో తరుణ్ భాస్కర్ ఒకరు. 'పెళ్లి చూపులు' సినిమాతో సెన్సేషన్




క్రియేట్ చేసిన తరుణ్, ప్రస్తుతం డైరెక్టర్ గానే కాకుండా నటుడిగా కూడా బిజీగా ఉన్నారు. అయితే గత కొన్ని నెలలుగా ఆయన కెరీర్ కంటే వ్యక్తిగత జీవితం గురించే ఇండస్ట్రీలో ఎక్కువగా చర్చ జరుగుతోంది. ఆయన ఒక యువ హీరోయిన్ తో డేటింగ్ లో ఉన్నారని, త్వరలోనే కొత్త జీవితం ప్రారంభించబోతున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న తరుణ్, ఎట్టకేలకు ఈ విషయంపై నోరు విప్పారు. బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ నిన్న జరిగిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తరుణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్కడ యాంకర్ "మీరు చూసిన వాటిలో గ్రేటెస్ట్ లవ్ స్టోరీ ఏది?" అని అడగగా, తరుణ్ ఏమాత్రం తడబడకుండా ఆసక్తికర సమాధానం ఇచ్చారు. "నా లవ్ స్టోరీనే గ్రేటెస్ట్. ప్రస్తుతం నేను దాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాను. అది ఇంకా నడుస్తూనే ఉంది" అని చెప్పడం ద్వారా తాను ప్రేమలో ఉన్న విషయాన్ని అఫీషియల్ గా కన్ఫర్మ్ చేశారా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది తరుణ్ ఓపెన్ గా చెప్పినప్పటికీ, ఆ అమ్మాయి పేరును మాత్రం రివీల్ చేయలేదు. అయితే సోషల్ మీడియాలో వినిపిస్తున్న ఆ యువ కథానాయిక పేరే నిజమని నెటిజన్లు ఫిక్స్ అయిపోతున్నారు. గతంలో లతా నాయుడును పెళ్లి చేసుకున్న తరుణ్, రెండేళ్ల క్రితం విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత కొంతకాలం సింగిల్ గా ఉన్న ఆయన, ఇప్పుడు మళ్ళీ ప్రేమలో పడ్డారని తాజా వ్యాఖ్యలతో స్పష్టమైంది. పర్సనల్ లైఫ్ లో ఇంత బిజీగా ఉన్నా, కెరీర్ పరంగా కూడా తరుణ్ దూసుకెళ్తున్నారు. యూత్ ఎంతగానో ఎదురుచూస్తున్న 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ పనుల్లో ఆయన నిమగ్నమయ్యారు. విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, సుశాంత్, వెంకటేష్ కాకమాను కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమా 2026లో విడుదల కానుంది. మరోవైపు హీరోగానూ తరుణ్ తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకుంటున్నారు. 'ఓం శాంతి శాంతి శాంతిహి' అనే సినిమాలో ఆయన మెయిన్ లీడ్ గా నటిస్తున్నారు. ఇందులో తెలుగమ్మాయి ఈషా రెబ్బ హీరోయిన్ గా నటిస్తోంది. ఇలా అటు డైరెక్షన్, ఇటు యాక్టింగ్, మరోపక్క లవ్ లైఫ్.. అన్నింట్లోనూ తరుణ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నారు.

